ప్రజాజ్యోతి
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 10, సెప్టెంబర్ 2025
www.prajajyothinews.com

# బీఎన్ఐ అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో

- 13, 14 తేదీలలో శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో..
- 200 పైగా ఎంఎస్ఎంఈలు ఉత్పత్తులు, సేవలు ప్రదర్శన
- ఈ బీఎన్ఐ గోనాట్ 2025కు ఇరవై వేల మంది సందర్శకులు వచ్చే అవకాశం






- సంవత్సరం పాటు గత ఏడాదిలో బ్యాన్ చేసిన ప్రభుత్వం
- బ్యాన్ చేసినా విచ్చలవిడిగా హెూటళ్లు, రెస్టారెంట్లలో వాడకం
- అధికారుల నిర్లక్ష్యం వల్లే విచ్చలవిడి వాడకం?
- మయోన్నయిస్స్‌తో ఆరోగ్య సమస్యలు.. ఎక్కువగా తీసుకుంటే గుండెపోటు కూడా రావచ్చు
- ప్రభుత్వ వైద్యురాలు ప్రణీత

# డేంజర్.. మయోన్నయిస్ సాస్



"కమ్మగా ఉందని కోడిగుడ్లు, నూనెతో తయారుచేసిన మాయోన్నయిస్స్ ఉపయోగించి తయారీ చేసే ఆహార పదార్థాలను లొట్టలేసుకుంటూ తింటున్నారా..? అయితే తస్మాత్ జాగ్రత్త. మీరు ఆ పదార్థాలను ఎక్కువగా తింటుంటే విషం తింటున్నట్లే లెక్క. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 అక్టోబర్ 30న పచ్చి కోడిగుడ్ల తో తయారు చేసే మాయోన్నయిస్స్ సాస్ ను బ్యాన్ చేసింది. అయితే ఈ విషయాన్ని ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోయిందని చెప్పవచ్చు. బ్యాన్ చేసినా ఎక్కడపడితే అక్కడ షావర్మ తయారీ, చికెన్ రోల్స్, ఫ్రాంకిస్ లో ఈ సాస్ వాడుతున్న హెూటల్, బేకరీ, రెస్టారెంట్ నిర్వాహకులు."

4 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ

# నార్సింగి టిపిఓ మణిహారిక

- నార్సింగి మున్సిపల్ కార్యాలయంపై ఏసీబీ అధికారుల దాడులు
- మంచిరేవులలో ఎల్ఆర్ఎస్ ప్రోసిడింగ్ కోసం 10 లక్షలు లంచం డిమాండ్
- 4.50 లక్షలకు బేరం కుదుర్చుకున్న టిపిఓ మణిహారిక
- మున్సిపల్ కార్యాలయంలో 4 లక్షలు నగదు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ టిపిఓ మణిహారిక
- టిపిఓ మణిహారిక ఇంటిలో కొనసాగుతున్న ఏసీబీ సోదాలు
- మున్సిపాలిటీలోని కొందరు ఔట్సోర్సింగ్ ఉద్యోగులపైన ఆరోపణలు



# మహిళలు ఫిట్నెస్‌పై దృష్టి పెట్టాలి

హైదరాబాద్:యువతులు, మహిళలు ఫిట్నెస్‌పై ప్రత్యేక దృష్టి సారించి నిత్యం వ్యాయామం, యోగ వంటి ఆరోగ్యాన్ని పెంపొందించే అంశాలను అలవాటు చేసుకోవాలని ప్రముఖ ఫిట్నెస్ ట్రైనర్ అను ప్రసాద్ సూచించారు.నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక ఫిట్నెస్ క్యాంపులో ఆయన మాట్లాడారు. క్షణం తీరికలేని నగర జీవితంలో శారీరక శ్రమ తగ్గిపోవడంతో పలు రకాల వ్యాధుల బారిన పడాల్సి వస్తుందని చెప్పారు. ముఖ్యంగా యువతులు, మహిళలు ఊబకాయం వంటి సమస్యలతో అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో యుక్త వయసు నుంచే వ్యాయామం, జుంబా, డ్యాన్స్ వంటి ఫిట్నెస్ కార్యక్రమాలు



# అక్షర యోధుడు, ఎందరికో ఆదర్శం..!

## గుడిపల్లి శ్రీనివాస్ (పేపర్ శ్రీనన్న) ఘనంగా జన్మదిన వేడుకలు ఆశ్రమంలో వృద్ధులకు అన్నదానం



**నందిగామ, సెప్టెంబర్ 09(ప్రజాజ్యోతి):**టియుడబ్ల్యూజె (ఐజేయు) ప్రింట్ మీడియా నియోజకవర్గం అధ్యక్షుడు బూర్గుల ఫణీంద్ర ఆధ్వర్యంలో జర్నలిస్ట్ అభిమానులు గుడిపల్లి శ్రీనివాస్(పేపర్ శ్రీనన్న) జన్మదినం పురస్కరించుకుని ఆహార కిచెన్ హోటల్ లో కేక్ కట్ చేసి శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ శ్రీనన్న అక్షర యోధుడు ఎందరికో ఆదర్శమని అన్నారు. అనంతరం మలయాళ స్వామి ఆశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన కలలు నెరవేర్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ మీడియా అధ్యక్షుడు ఫణీంద్ర, ఎలక్ట్రాని మీడియా అధ్యక్షులు నరసింహులు, జర్నలిస్టులు కృష్ణయ్య గౌడ్, ఫిరోజ్, మల్లికార్జున్, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి ఫయాజ్, భాస్కర్, దర్శన్ గౌడ్, అనిల్ కుమార్, జగన్, శ్రీనివాస్, రాజు, కార్తీక్, రవి, సీనియర్ జర్నలిస్టులు హరిజీవన్, కొంగర అర్జున్, రాఘవేంద్ర, శివ గౌడ్, శ్రవణ్, సోహెల్, షకీల్, ఫయాజ్, ఇలియాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాగితం విలాస వస్తువు కాదు.. అధిక పన్ను తగ్గించాలి

**- 18 నుంచి 5 శాతానికి జీఎస్టీ తగ్గించాలి**

**- తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్**




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** కాగితం విలాస వస్తువు కాదని, ఇది అత్యవసర వస్తువని తెలంగాణ పేపర్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు అభిషేక్ విజయవార్జీ తెలిపారు. కాగితంపై విధిస్తున్న అత్యధిక జీఎస్టీ తగ్గించాలని కోరారు. ఈ మేరకు బేగంపేటలో ఉన్న ది ప్లాజా హోటల్లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, వృత్తిదారులు, ప్రచురణకర్తలు, ప్రింటర్లు, ప్యాకేజింగ్ పరిశ్రమ, ఇంకా సమాజంలో ఎంతో మంది ప్రతిరోజూ ఉపయోగించే ఒక అత్యవసర వస్తువు కాగితం అన్నారు. ఇటీవల జీఎస్టీని 18 శాతానికి పెంచడం వల్ల విద్య, సంబంధిత పరిశ్రమలపై అధిక భారం పడుతుందన్నారు. కాగితం కేజీ రూ. 70, జీఎస్టీ ఐదు శాతం కలిపితే రూ. 73.50 అవుతుందన్నారు. అదే 18 శాతం జీఎస్టీ అయితే, రూ. 82.60 అవుతుందని పేర్కొన్నారు. అంటే కేజీపై అదనంగా రూ. 9 అంటే దాదాపు 12 శాతం భారం పడుతుందని వాపోయారు. నోటుబుక్స్, పాఠ్య పుస్తకాలు, పరీక్ష పత్రాలు, ప్యాకేజింగ్, రోజువారీ ఉత్పత్తులపై అనేక రెట్లు పెరుగుతుందని చెప్పారు. భారతదేశంలో కాగితం పరిశ్రమ అడవులను నరకడం లేదన్నారు. సొంతంగా చెట్లను సాగు చేస్తుందన్నారు. చక్కెరగడ, టమాటాల వలే సుబాబుల్, కసురినా, వెదురు, యూకలిప్టస్ వంటి చెట్లను పాడుబడిన భూములపై సాగు చేసి నాలుగైదు ఏళ్లకు ఒకసారి కోస్తారన్నారు. రైతులకు నాట్లను పంపిణీ చేసి పచ్చదనాన్ని పెంచడం, గ్రామీణ ఆదాయాన్ని ప్రోత్సహించడం చేస్తున్నామన్నారు. ఈ విధంగా పరిశ్రమ వంద శాతం పర్యావరణహితంగా ఉంటుందన్నారు. 71 శాతం కాగితం రీసైకిల్ చేసిన వ్యర్థ కాగితం నుంచి తయారవుతుందని చెప్పారు. 21 శాతం వ్యవసాయ అవశేషాలు (బగాస్, గోధుమ తొక్కలు), కేవలం 8 శాతం కొత్త పల్ప్ నుంచి తయారవుతుందన్నారు. వ్యర్థ కాగితం పై జీఎస్టీ ఐదు శాతం ఉన్నా. తయారైన కాగితం, బోర్డులపై 18 శాతం జీఎస్టీ విధిస్తున్నారని తెలిపారు. ఎంసెట్, సివిల్ సర్వీసులు, ఎంబీబీఎస్, సీఏ, వంటి పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులు ఒక్కో టర్మ్‌లో 250 నుంచి 300 కిలోల కాగితం వాడతారన్నారు. 18 శాతం జీఎస్టీ వల్ల 24 కోట్ల పిల్లలు, యువతకు విద్య ఖరీదవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ లక్ష్యానికి విరుద్ధమన్నారు. ప్లాస్టిక్‌కు బదులు షాపింగ్, ఈ-కామర్స్, కిరాణా, డెలివరీలలో కాగితం సంచులు విస్తృతంగా వాడుతున్నారని తెలిపారు. అధిక శాతం కాగితం సంచులు రీసైకిల్ చేసిన వ్యర్థ కాగితం నుంచే తయారవుతున్నాయని చెప్పారు. అయితే, 18 శాతం జీఎస్టీ కారణంగా కాగితం సంచులు ఖరీదవుతున్నాయని తెలిపారు. హానికరమైన ప్లాస్టిక్ కంటే ఖరీదుగా మారుతున్నాయని పేర్కొన్నారు. ప్యాకేజింగ్ కాగితంపై అధిక పన్ను తగదన్నారు. ఎఫ్ఎంసీజీ (సబ్బులు, దినసరి వస్తువులు), ఆహార ప్యాకేజింగ్ (ఇడ్లీ, దోసె, బేకరీ ఉత్పత్తులు), ఔషధ ప్యాకేజింగ్ (మందుల పెట్టెలు, లిఫ్‌లెట్లు) వీటిపై అధిక జీఎస్టీతో ధరలు పెరుగుతాయన్నారు. మందులు తగ్గించిన జీఎస్టీ ధరతో వస్తున్నాయన్నారు. కానీ వాటి ప్యాకేజింగ్ కాగితం మాత్రం 18 శాతం పన్నుతో రావడం ఖర్చును పెంచడమేనన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో విద్య, రీసైక్లింగ్, ప్యాకేజింగ్‌కు ఉపయోగించే కాగితంపై ఐదు శాతం, అంతకన్నా తక్కువ, సున్నా పన్ను ఉందన్నారు. 18 శాతం పన్ను విధించడం వల్ల ఖరీదైన దేశంగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. కాగితం, బోర్డులపై జీఎస్టీ 18 నుంచి ఐదు శాతానికి తగ్గించడం సడలింపు కాదని, ఇది సరి చేసుకోవాల్సిన విషయం అన్నారు. దీంతో విద్యార్థుల విద్యా ఖర్చులు తగ్గుతాయన్నారు. రీసైక్లింగ్, పర్యావరణహిత కాగితం సంచులు ప్రోత్సహించబడతాయని తెలిపారు.

# మహిళలు ఫిట్నెస్‌పై దృష్టి పెట్టాలి

## - ఫిట్నెస్ ట్రైనర్ అను ప్రసాద్

**హైదరాబాద్:** యువతులు, మహిళలు ఫిట్నెస్‌పై ప్రత్యేక దృష్టి సారించి నిత్యం వ్యాయామం, యోగ వంటి ఆరోగ్యాన్ని పెంపొందించే అంశాలను అలవాటు చేసుకోవాలని ప్రముఖ ఫిట్నెస్ ట్రైనర్ అను ప్రసాద్ సూచించారు. నాంపల్లిలోని ఇందిరా ప్రియదర్శిని మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రత్యేక ఫిట్నెస్ క్యాంపులో ఆయన మాట్లాడారు. క్షణం తీరికలేని నగర జీవితంలో శారీరక శ్రమ తగ్గిపోవడంతో పలు రకాల వ్యాధుల బారిన పడాల్సి వస్తుందని చెప్పారు. ముఖ్యంగా యువతులు, మహిళలు ఊబకాయం వంటి సమస్యలతో అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో యుక్త వయసు నుంచే వ్యాయామం, జుంబా, డ్యాన్స్ వంటి ఫిట్నెస్ కార్యక్రమాలు చేయాలని అను ప్రసాద్ సూచించారు. విద్యార్థి దశ నుంచే వ్యాయామానికి సమయం కేటాయించడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే సమస్యలను నివారించవచ్చని కళాశాల ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి ఉదయశ్రీ అనిత పేర్కొన్నారు. క్యాంపులో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపల్ చంద్ర ముఖర్జీ, ట్రైనర్ అను ప్రసాద్‌ను అభినందించారు. విద్యార్థులకు స్కిప్పింగ్ రోప్స్, షటిల్ బ్యాట్స్, గ్రిప్పర్స్ పంచి పెట్టారు.





## ఏసీపీ అడిషనల్ డీసీపీ సీఐ ఎస్ఐ లను సన్మానించిన బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి



**మహేశ్వరం, సెప్టెంబర్ 09, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ ఉత్సవాలలో పటిష్ట బొందోబస్తు నిర్వహించిన పోలీస్ సిబ్బందికి బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి తరపున ఏసీపీ జానకి రెడ్డి గారికి అడిషనల్ డీసీపీ సత్యనారాయణ కి బాలాపూర్ సీఐ సుధాకర్ కి ఎస్ఐ సుధాకర్ కి ప్రసాద్ కి కోటేశ్వర్ రావు కి సోహెల్ గారికి అలాగే బాలాపూర్ పోలీస్ పహాడీషరీఫ్ పోలీస్ సిబంది అందరికి బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి ఘనంగా సన్మానం

## స్కాలర్షిప్స్ విడుదలకై ఏబీవీపీ భిక్షాటన

**- పెండింగ్ బీఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ వెంటనే విడుదల చేయాలి**

**- ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్**




**చేవెళ్ల సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):** పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం బిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రూ. 8,300 కోట్ల స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని వేలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులు స్కాలర్షిప్ అందక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఫీజుల కట్టలేని స్థితిలో ప్రైవేట్ విద్యాసంస్థలు విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. పెండింగ్ ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్స్ ఇవ్వకుండా వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నాయని మండిపడ్డారు. ఇకనైనా విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లను విడుదల చేయాలని లేనియెడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల నగర కార్యదర్శి హారిక, శ్రావణి, మానస, హారిక, భరత్ శివ ప్రణవ్, వివేకనంద, హరికృష్ణ, ప్రశాంత్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## దుంపల భాస్కరా రావుకి 2 లక్షల యాభైవేల రూపాయల లోక్ ని అందజేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం నివాసి దుంపల భాస్కరా రావు అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.. రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కలిసి వైద్యాపరీక్షల నిమిత్తము ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం చెయ్యాలని కోరడం జరిగింది.. మాజీ ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి 2.50 వేల లోక్ మంజూరు చేపించడం జరిగింది..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలలో చికిత్స పొందినవారు, చికిత్స నిమిత్తము వైద్యాసేవల ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది కావున ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుగ్యాల ప్రసాద్, మురళి, లక్ష్మయ్య, పి నరసింహమూర్తి, టి శ్రీనివాస్, కే మల్లేష్, వీరయ్య, నాయక్ తదితరులు పాల్గొన్నారు

## కైలాష్ హిల్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక ఉత్సవాలు

**2018 నుండి నిరంతరంగా జరిగే భక్తి శ్రద్ధల వేడుకలు**

**పెద్దల సహకారం యువత ఉత్సాహం కలగలిపిన ఉత్సవం**

**ఆటంకాలు, ఇబ్బందులు ఉన్నా వెనకడుగు వేయని యువత**





**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం కైలాష్ హిల్స్ కాలనీలో గత ఎనిమిది సంవత్సరాలుగా వినాయకుని ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా వాసాల సాయి తేజ మాట్లాడుతూ %-% "మేము ఎన్ని ఆటంకాలు వచ్చినా, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వినాయకుడిపై ఉన్న భక్తి శ్రద్ధతో ఉత్సవాలు నిర్వహిస్తూనే ఉన్నాం" అని తెలిపారు. 2018లో ప్రారంభమైన ఈ ఉత్సవాలను కైలాష్ హిల్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కైలాష్ హిల్స్ పెద్దల సహకారంతో విగ్రహం, అన్నదానం, షెడ్డు ఏర్పాట్లు జరుగుతుండగా, యువత పూర్తిగా ముందుండి పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నిర్వహ ణ బాధ్యతలు చేపడుతున్నారు. యువతలో శృందన్ రెడ్డి, కార్తీక్ తేజ్, చరణ్, అభి, నవీన్, చిన్న, సాయి, రోహిత్, చిన్న సాయి,శివ, ప్రవీణ్ రెడ్డి, రాకేష్ తదితరులు కలిసి ఉత్సవాలను విజయవంతం చేశారు. "మాకు ఎల్లప్పుడూ అండగా నిలిచే పెద్దలకు ధన్యవాదాలు. వారు ఎప్పటికీ ఇలాగే మా వెంటే ఉండి మమ్మల్ని ప్రోత్సహించాలని కోరుకుంటున్నాం" అని కైలాష్ హిల్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు.

## ఎన్నికల హామీలు అమలు చేయాలి

**- బికేఎం జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య**

**- బికేఎం ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా**




**చేవెళ్ల సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):** ఎన్నికలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బి కే యం జిల్లా అధ్యక్షుడు అంజయ్య డిమాండ్ చేశారు. బి కే యం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బి కే యం జిల్లా కమిటీ చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బికేఎం జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ కార్యాలయ అధికారికి మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్రూంలో ఇవ్వాలని ఇల్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని అలాగే వృద్ధులకు వితంతువులకు 4000 6000 పెరిగిన పింఛన్లను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే గ్రామీణ ఉపాధి హామీ పథకంలో చేస్తున్న కూలీలకు కూలి రేట్లు పెంచాలని ఉపాధి హామీ పనులను 200 రోజులకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు స్వరూప పెంటయ్య చంద్రమౌళి వెంకటమ్మ పెంటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బీఎన్ఐ అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో

**- 13, 14 తేదీలలో శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో..**

**- 200 పైగా ఎంఎస్ఎంఈలు ఉత్పత్తులు, సేవలు ప్రదర్శన**

**- ఈ బీఎన్ఐ గోనాట్ 2025కు ఇరవై వేల మంది సందర్శకులు వచ్చే అవకాశం**




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** ప్రపంచంలో అతిపెద్ద వ్యాపార నెట్వర్కింగ్, వ్యాపార రిఫరల్ సంస్థ అయిన బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) ఆధ్వర్యంలో ఈనెల 13, 14వ తేదీలలో శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో 'బీఎన్ఐ గోనాట్ 2025' పేరుతో ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో నిర్వహించనున్నామని బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా తెలిపారు. ఈ వివరాలు తెలిపేందుకు బంజారా హిల్స్ లోని తాజ్ డెక్కన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెం డు రోజుల ఈ ఉత్సవాన్ని పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించనున్నారని చెప్పారు. ఎంఎస్ఎంఈ భవిష్యత్తు, దేశ నిర్మాణంలో వాటి పాత్ర, తెలంగాణ ప్రభుత్వం ఈ రంగాన్ని బలపరచడానికి తీసుకుంటున్న ప్రయత్నాలపై ఫైర్‌సైడ్ చాట్లో పాల్గొననున్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాల్లో అతి పెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో, సెమినార్ ఇదన్నారు. బీఎన్ఐ హైదరాబాద్ ప్రపంచంలో అతి పెద్ద బీఎన్ఐ రీజియన్ అన్నారు. 400 పరిశ్రమల్లో 4,000 పైగా వ్యాపార యజమానులతో విస్తరించిన నెట్‌వర్క్ అన్నారు. ఈ నగరంలో 13వ సంవత్సరం పూర్తి చేసుకుంటూ.. గోనాట్ ఐదో ఎడిషన్ కు ఆహ్వానం పలుకుతుందన్నారు. భారతదేశం, మధ్యప్రాచ్యం, ఇతర దేశాల నుంచి ఇరవై వేలకు పైగా సందర్శకులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ బీఎన్ఐ గోనాట్ 2025 స్థానిక వ్యాపారులను గ్లోబల్ స్టేజ్‌కి తీసుకెళ్లడానికి అనువైన వేదికగా నిలుస్తోందని పేర్కొన్నారు. ఇది కేవలం ఒక ఎక్స్‌పో మాత్రమే కాదన్నారు. ఇది సహకారాలకు జన్మనిచ్చే, ఆలోచనలకు రెక్కలు విప్పే ఎకోసిస్టం అన్నారు. ఈ వేదిక వందలవేల ఎంఎస్ఎంఈలు తమ సామర్థ్యాలను ప్రదర్శించడానికి, తమ పరిధిని విస్తరించడానికి సహాయపడిందని తెలిపారు. గోనాట్ 2025లో ఈ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనున్నామని చెప్పారు. సరైన అవకాశాలతో, పెద్ద కలలతో గ్లోబల్ స్టేజ్‌లో నిలబడే అవకాశాన్ని అందించడం మా లక్ష్యమన్నారు. రాజీవ్ తల్రేజా, అంకుర్ వారికూ, కనికా టెక్రివాల్ వంటి ప్రఖ్యాత వ్యవస్థాపకుల శక్తివంతమైన సెషన్‌లు కలవన్నారు. ఇందులో బేకింగ్, ఫోటోగ్రఫీ, ఫ్యాషన్ డిజైన్, ఇంటీరియర్ డిజైన్, ఈవెంట్ స్టైలింగ్, అడ్వర్టైజింగ్, ఫుడ్ ఇన్నోవేషన్ మొదలైన విభాగాలు ఉంటాయన్నారు. ఈ ఈవెంట్ ప్రధాన ఆకర్షణ అయిన ఎక్స్‌పోలో 200 పైగా ఎంఎస్ఎంఈలు తమ ఉత్పత్తులను, సేవలను ప్రదర్శించనున్నారని తెలిపారు. 121 కాన్‌క్లేవ్ వ్యవస్థాపకులు తమ అనుభవాలు పంచుకోవడానికి ప్రత్యేక వేదికను అందిస్తుందన్నారు. మొదటి రోజు హాస్యరసభరిత స్టాండ్-అప్ కామెడీ ప్రదర్శన ఉంటుందన్నారు. అనంతరం అవార్డుల కార్యక్రమంలో అత్యుత్తమ ప్రదర్శకులను సత్కరించనున్నారని తెలిపారు. రెండో రోజు ఒక గొప్ప గ్రాండ్ ఫినేల్తో ముగుస్తుం దన్నారు. ఇందులో ఉత్సవ వేళలో డీజే పరోమా వేదికను అలరించనున్నారని చెప్పారు. బీఎన్ఐ 'గీవార్స్ గెయిన్' భావాన్ని గుర్తిస్తుందన్నారు. బీఎన్ఐ వంటేజ్ గోనాట్ 2025కి ఆదిత్య వాంటేజ్ రీగల్ రెసిడెన్సెస్ టైటిల్ స్పాన్సర్గా వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమానికి కో-స్పాన్సర్లు ఓపీపీఈఐఎన్, పోకర్ణా లిమిటెడ్, లియో పాకర్స్ %డ% మూవర్స్ ప్రైవేట్ లిమిటెడ్ గోల్డ్ స్పాన్సర్గా ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఎన్ఐ హైదరాబాద్ ఏరియా డైరెక్టర్ టీ సతీష్ కుమార్, ఆదిత్య కెడియా రియల్టర్స్ ఎల్ఎల్పీ విష్ణు కుమార్ కెడియా, ఓపీపీఈఐఎన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అల్లూరి శ్రీనివాస్ రాజు, పోకర్ణా లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ రాహుల్ జైన్, లియో పాకర్స్ %డ% మూవర్స్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రద్ధా షా తదితరులు పాల్గొన్నారు.




# అధికారులు ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావద్దు

**తుమ్మలపల్లి జితేందర్ రెడ్డి డైరెక్టర్ ఉపాధ్యక్షులు రంగారెడ్డి జిల్లా**



**షాబాద్ సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి)** ముఖ్యంగా కొందుర్గు మండలంలో యూరియాకు సంబంధించిన గందరగోళనికి ప్రధాన కారణం వ్యవసాయ అధికారుల వైఫల్యమేదేశం మొత్తంలో యూరియాకు సంబంధించి రైతుల ఇబ్బందులు పడుతుంటే తెలంగాణ రాష్ట్రంలో రైతుల పక్షాన గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ అనుమల రేవంత్ రెడ్డి మరియు వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు కృషితో మన రాష్ట్రానికి మిగతా రాష్ట్రాల కంటే అధిక మొత్తంలో యూరియా తీసుకురావడం జరిగింది అలాగే మన నియోజకవర్గంలో కూడా గౌరవ శాసనసభ్యులు శ్రీ వీర్లపల్లి శంకర్ కృషితో నిత్యం అధికారులతో సంప్రదింపులు చేస్తూ గౌరవ మంత్రివర్యులు దృష్టికి నియోజకవర్గ సమస్యలు తీసుకువెళ్లి పెద్ద మొత్తంలో యూరియా రావడానికి కృషి చేస్తున్నారు, కానీ కొందరు అధికారులు ప్రణాళిక బద్ధంగా పంపిణీ చేయలేకపోవడం వలన ప్రజలకు ఇబ్బందులు కలగడంతో పాటు ప్రభుత్వానికి కూడా చెడ్డ పేరు తెస్తున్నారువారికి కావలసినవారికి అడ్డగోలుగా టోకెన్లు జారీ చేస్తూ నిజమైన రైతులకి అన్యాయం చేస్తున్నారని కొంతమంది రైతులు మాకు సమాచారం ఇవ్వడం జరిగింది కేవలం ఆధార్ కార్డు ప్రకారంగా యూరియా పంపిణీ చేయడం వల్ల నిజమైన రైతులకు సక్రమంగా అందుతుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా ఉంది ప్రతి ఒక్కరికి ఆధార్ కార్డు అనేది సర్వసాధారణం అలాగే ఆధార్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు వ్యవసాయం చేస్తున్నార లేదా అనేది అధికారులకే తెలియాలి కానీ వ్యవసాయం చేస్తున్న వారికి యూరియా అందివ్వాలనేది ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం కానీ ఈ మాత్రం అవగాహన లేకుండా ఆధార్ కార్డు ప్రకారం ప్రస్తుత పరిస్థితుల్లో ఇవ్వడం కొందుర్గు మండల వ్యవసాయ శాఖ అధికారుల వైఫల్యం, గత ప్రభుత్వ కాలం లో కూడా అప్పటి వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం తో మొక్కజొన్న కొనుగోలుకు రైతులను ఇబ్బందులకు గురి చేస్తే అప్పుడు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహించి రైతులకు పక్షాన పోరాటం చేసి రైతులకు న్యాయం చేయడం జరిగిందిరైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం ఎన్నోరకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నా కొంతమంది అధికారులు నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి అపవాదం వస్తుంది, ఈ అంశాన్ని గౌరవ శాసనసభ్యులు మరియు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వ్యవసాయ ఆధారంతో జీవనం సాగిస్తున్న కొందుర్గు రైతాంగానికి న్యాయం చేయడానికి కృషి చేయడం జరుగుతుంది

# గాయత్రి హిల్స్ కాలనిలో రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి

**మహేశ్వరం, సెప్టెంబర్ 09, (ప్రజా జ్యోతి)**
మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ 19వ డివిజన్ లోని గాయత్రి హిల్స్ కాలనిలో రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన నేపథ్యంలో మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నరసింహారెడ్డి పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, జెల్ల రమేశ్ గౌడ్, గిరి ముదిరాజ్, ఇక్కే శ్రీనివాస్, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.



# డేంజర్ మయొన్నయిస్ సాస్..!

**సంవత్సరం పాటు గత ఏడాదిలో బ్యాన్ చేసిన ప్రభుత్వం**
**బ్యాన్ చేసినా విచ్చలవిడిగా హెూటళ్లు, రెస్టారెంట్లలో వాడకం**
**అధికారుల నిర్లక్ష్యం వల్లే విచ్చలవిడి వాడకం?**
**మయొన్నయిస్స్ తో ఆరోగ్య సమస్యలు..**
**ఎక్కువగా తీసుకుంటే గుండెపోటు కూడా రావచ్చు**
**ప్రభుత్వవైద్యురాలు ప్రణీత**







"కమ్మగా ఉందని కోడిగుడ్లు, నూనెతో తయారుచేసిన మాయొన్నయిస్స్ ఉపయోగించి తయారీ చేసే ఆహార పదార్థాలను లొట్టలేసుకుంటూ తింటున్నారా..? అయితే తస్మాత్ జాగ్రత్త. మీరు ఆ పదార్థాలను ఎక్కువగా తింటుంటే విషం తింటున్నట్లే లెక్క. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2024 అక్టోబర్ 30న పచ్చి కోడిగుడ్ల తో తయారు చేసే మాయొన్నయిస్స్ సాస్ ను బ్యాన్ చేసింది. అయితే ఈ విషయాన్ని ప్రభుత్వం ప్రజల్లోకి తీసుకెళ్లలేకపోయిందని చెప్పవచ్చు. బ్యాన్ చేసినా ఎక్కడపడితే అక్కడ షావర్మ తయారీ, చికెన్ రోల్స్, ఫ్రాంకిస్ లో ఈ సాస్ వాడుతున్న హెూటల్, బేకరీ, రెస్టారెంట్ నిర్వాహకులు."

**మేడ్చల్, సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి):**
ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ఇంట్లో నాణ్యమైన ఆహారాన్ని వండుకొని తినే సమయం, ఓపిక లేక ప్రజలు హెూటల్లలో ఆహారం సేవించేందుకు ఎక్కువగా ఆసక్తి చూపిస్తుంన్నారు. ఉద్యోగులు, విద్యార్థులు ఇందులో ముఖ్యంగా యువత ఎక్కువగా బయట ఆహారం తినేందుకు మోగ్గు చూపుతుంన్నారు. బయట హెూటలలో నాణ్యత లేని ఆహారాన్ని విపరీతంగా తిని ప్రాణాలపైకి తెచ్చుకోవడమే కాకుండా, పలు సందర్భాల్లో కల్తీ ఆహారం సేవించి విపరీతంగా వాంతులు, విరోచనాలు అయ్యి పలువురు వ్యక్తులు చావంచుల వరకు వెళ్లొచ్చిన ఘటనలు హైదరాబాద్ పరిధిలోనే చాలా వెలుగు చూశాయి. ఆహార ప్రియుల అవసరాలకు తగ్గట్టుగా పలు హెూటల్లు సైతం ఆహార ప్రియులకు నాణ్యత ప్రామాణికలు లేని వస్తువులను విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

**సంవత్సరం పాటు గత ఏడాదిలో బ్యాన్ విధించిన ప్రభుత్వం**
గతేడాది అక్టోబర్ నెలలో హైదరాబాద్ కు చెందిన ఓ మహిళ పచ్చి గుడ్లతో చేయబడే మయొన్నయిస్స్ సాస్ తో తయారుచేసిన ఆహార పదార్థాన్ని సేవించి మృత్యువాత పడింది. తీవ్రంగా వాంతులు, విరోచనాలు అయ్యి ఆమె ఆస్పత్రి పాలై చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె మృతికి గల కారణాలు మయొన్నయిస్స్ సాస్ తో తయారుచేసిన ఆహార పదార్థాన్ని సేవించడం వల్లే ఘటన జరిగినట్లు ఆహార భద్రతాధికారులు గుర్తించి ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి 2024 అక్టోబర్ 30వ తేదీ నుంచి సంవత్సర కాలం పాటు తెలంగాణ రాష్ట్ర పరిధిలో మయొన్నయిస్స్ సాస్ పై బ్యాన్ విధించింది.

**బ్యాన్ చేసినా విచ్చలవిడిగా హెూటళ్లు, రెస్టారెంట్లలో వాడకం**
తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మయొన్నయిస్స్ వాడకం, తయారీ, నిలువలపై, రాష్ట్రం లోపల నిషేధాన్ని విధించినప్పటికీ పలు హెూటల్, బేకరీ, రెస్టారెంట్, నిర్వాహకులు మాత్రం ఆహార పదార్థాల తయారీలో పచ్చి గుడ్లు, నూనెతో తయారు చేసేటువంటి మయొన్నయిస్స్ సాస్ ను అవసరమైన ఆహార పదార్థాల్లో విచ్చలవిడిగా వాడేస్తూ ఆహార ప్రియులకు విక్రయాలు జరుపుతున్నారు. ప్రమాదకరమైన మయొన్నయిస్స్ బ్యాన్ అయిందని తెలిసో తెలియకో ఆహార ప్రియులు కమ్మగా ఉందని లొట్టలేసుకుంటూ ప్రమాదమని తెలియక పుట్టలోకి నేడుతున్నారు.

**అధికారుల నిర్లక్ష్యం వల్లే విచ్చలవిడి వాడకం?**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం, ఆహార భద్రత దృష్ట్యా మయొన్నయిస్స్ సాస్ పై రాష్ట్ర పరిధిలో బ్యాన్ విధించినప్పటికీ ఆహార భద్రత అధికారులు, ఆహార భద్రత విజిలెన్స్ అధికారులు నిషేధిత సాస్ ఉపయోగించే హెూటళ్లపై తనిఖీలు చేయకపోవడం వల్లే వ్యాన్ ఉన్నప్పటికీ విచ్చలవిడిగా వాడుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే ఎగ్ మయొన్నయిస్స్ తయారీ, వాడకం, విలువ చేస్తున్న హెూటల్లు, రెస్టారెంట్లు, బేకరీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

**మయొన్నయిస్స్ తో ఆరోగ్య సమస్యలు..**
మయొన్నయిస్స్ సాస్ తయారీలో పచ్చి గుడ్లు ఎక్కువ మోతాదులో నూనె వాడకం జరగడం వల్ల అధిక కొవ్వు, ఆయాసం ఇతర ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని పలు అధ్యయనాలు తెలుపుతున్నాయి. ఆహార ప్రియులు వీలైనంతవరకు సదరు హానికరమైన సాస్ లకు దూరంగా ఉండడమే మంచిదని పలువురు వైద్యుల సైతం సూచిస్తున్నారు.

### ఎక్కువగా తీసుకుంటే గుండెపోటు కూడా రావచ్చు ప్రభుత్వ వైద్యురాలు ప్రణీత

ఎక్కువసార్లు గుడ్లు, నూనెతో తయారుచేసే మయొన్నయిస్స్ సాస్ ఉపయోగించి చేసే ఆహార పదార్థాలను సేవించడం వల్ల బిపి, షుగర్ తోపాటు గుండె సంబంధిత వ్యాధుల బారిన పడే అవకాశాలు సైతం ఎక్కువగా ఉన్నాయి. అంతేకాకుండా జీర్ణ వ్యవస్థకు సంబంధించిన ఇబ్బందులు, ఇతర వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వీలైనంతవరకు నిషేధితమైన మయొన్నయిస్స్ సాస్ తీసుకోకపోవడమే మంచిది.

# పీజీసెట్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి ప్రతిభ



**చేవెళ్ల సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):** ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించిన పీజీ ఎంట్రన్స్ పరీక్ష ఫలితాల్లో చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన వి రమేష్ కుమార్ ఎకనామిక్స్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రంలోనే 31 వ ర్యాంకు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత ఎకనామిక్స్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎంఏ మాలిక్ కళాశాల ఇతర అధ్యాపకులు రమేష్ కుమార్ ను అభినందించి సన్మానించారు. చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థికి రాష్ట్రవ్యాప్తంగా ర్యాంకు రావడం గర్వకారణం అన్నారు. రానున్న రోజుల్లో విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ర్యాంకులు సాధించాలని వారు ఆకాంక్షించారు.

# ఇవాళ పెంపుడు కుక్కలకు టీకాలు



**మేడ్చల్, సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి)** మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని కెఎల్ఆర్ వెంచర్ శివాజీ విగ్రహం వద్ద బ్లు క్రాస్ సంఘం వారి ఆధ్వర్యంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు పెంపుడు కుక్కలకు ఉచిత వాక్సినేషన్ శిబిరం నిర్వహించబడుత ుందని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరంలో పెంపుడు కుక్కలకు రెబీస్, ఇతర వ్యాధుల నుండి రక్షణ కలిగించే వాక్సిన్లు ఇవ్వబడతాయని తెలిపారు. కాబట్టి పెంపుడు కుక్కలను కలిగి ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని తమ పెంపుడు జంతువుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే మల్లారెడ్డి జన్మదినం సందర్భంగా ఫలాల పంపిణీ




**మేడ్చల్, సెప్టెంబర్ 9(ప్రజాజ్యోతి):** మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మేడ్చల్ మున్సిపల్ 4వ వార్డు మాజీ కౌన్సిలర్ తుడుం గణేష్ అనాథ వృద్ధులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తుడుం గణేష్ మాట్లాడుతూ మంగళవారం తూంకుంట మున్సిపల్ దేవరయాంజాల్ కాథలిక్ హెల్త్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా లో ఉంటున్న క్యాన్సర్ పేషెంట్లకు మల్లారెడ్డి పుట్టినరోజు సందర్భంగా పండ్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి మునుముందు మరిన్ని పదవులు స్వీకరించి నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసేలా భగవంతుడు శక్తిని కల్పించాలని కోరుకున్నారు. నియోజవర్గం లోని ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టిన మహనీయుడు మల్లారెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పవన్, జీవన్, రత్నం, నరసింహ, క్యాన్సర్ పేషెంట్లు డాక్టర్లు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి మోడీకి పాలాభిషేకం చేసిన కంచి మహేందర్

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు

**బాలానగర్, 09 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు కంచి మహేందర్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీకి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కంచి మహేందర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం దేశ ప్రజలందరికీ ఎంతో మేలు చేస్తుంది అని సాధారణ కుటుంబాల జీవన వ్యయాన్ని తగ్గించడమే కాకుండా వ్యాపారులకు, రైతులకు కూడ ఊరటనిస్తుంది అని తెలియజేశారు. ప్రజల హితాన్ని కోరే ప్రధానమంత్రి మోడీ సేవలు ఎల్లప్పుడూ పేదలకు అనుకూలంగా ఉంటుందని తెలియజేసారు. దేశంలో పేదలు అనుభవిస్తున్న ఆర్థిక బాధలను చూసి కేంద్రం భారీ స్థాయిలో జిఎస్టి తగ్గుదల చేయడం తో సామాన్యులకు భారీ స్థాయిలో మేలు జరగడంతో ఫతేనగర్ డివిజన్ బిజెపి శ్రేణులు భారీ సంఖ్యలో చేరుకొని మోడీకి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి, కూకట్ పల్లి రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేశ్వరరావు మాట్లాడుతూ జిఎస్టి 28%, 12 % స్లాబులతో ఉండడంతో ముఖ్యంగా పేద ప్రజలుపై పడుతున్న అర్థిక భారం పడుతున్న విషయాన్ని గ్రహించి 5% చేయడంతో పేద ప్రజలపై భారీగా భారం తగినట్లు అయింది. దీనితో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కంచి మహేందర్ పిలుపుమేరకు భారీ స్థాయిలో బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఫతేనగర్ బిజెపి నాయకులు రఘు యాదవ్, సతీష్ గౌడ్, బానిష్, రఘు, శివ, ఉషారాణి, మహాలక్ష్మి, అశోక్, వినీత్ యాదవ్, బత్తి రమేష్, రమేష్ పాల్గొన్నారు.



## ఆల్విన్ కాలనీ లో అంగరంగ వైభవంగా గణేష్ నిమజ్జన వేడుకలు

### విఘ్నేశ్వరుని నిమజ్జన వేడుకల్లో పాల్గొన్న ఎర్రబెల్లి సతీష్ రావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజికవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ లోని మహాత్మాగాంధీ నగర్ లో చిన్నోల శ్రీనివాస్ ఆధ్వర్యంలో, తులసి నగర్ లో గోపి ఆధ్వర్యంలో, ఇంద్ర హిల్స్ లో బి ఆర్ ఎస్ వి నాయకులు కళ్యాణ్ ఆధ్వర్యంలో ఇతర కాలనీల్లో ఏర్పాటు చేసిన పలు గణేష్ నిమజ్జన వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొని విఘ్నేశ్వర స్వామికి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ఆయా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు ప్రసాదం కైవసం చేసుకున్న సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ 124 డివిజన్ పరిధిలోని ఎల్లమ్మ బండ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో కొలువై నవరాత్రులు పూజలందుకున్న వినాయక లడ్డు ప్రసాదాన్ని ఒకలక్ష పదకొండు వేళా రూపాయలకు (1,11,000) లకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ మాట్లాడుతూ వినాయకుడి లడ్డు ప్రసాదం నవరాత్రులు పూజలందుకొవడంతో ఆ లడ్డును పోద్దినవారు మంచి శుభపరిణామాలు కలుగుతుందని అపారమైన నమ్మకం ఆ నమ్మకంతో ఈ రోజు లడ్డును పొందే భాగ్యం నాకు దక్కిందని అన్నారు. వినాయకుడి కృపతో అన్ని విజయాలు కలగాలని నాకు ఈ అవకాశం కల్పించిన ఎలమ్మబండ వినాయక భక్త బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు.

## మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### - బాలానగర్ సీఐ నర్సింహా రాజు



**బాలానగర్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి) :** సెప్టెంబర్ 13న నిర్వహించనున్న మెగా లోక్అదాలత్‌ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాలానగర్ సీఐ నర్సింహా రాజు పిలుపునిచ్చారు. ఈ నెల 8నుండి 13 వరకు నిర్వహించనున్న లోక్అదాలత్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మేరకు లోక్అదాలత్ తో విలువైన సమయంతో పాటు డబ్బు కూడా ఆదా అవుతుందన్న విషయాన్ని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ రాజీయే రాజ మార్గమన్నారు.. చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృదా చేసుకోవద్దన్నారు. న్యాయ శాఖ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎవరైనా తమ కేసులలో రాజీ కావాలి అనుకున్నవారు సంభందిత పోలీస్ అధికారులకు సంప్రది ంచాలని, లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతు ందన్నారు. లోక్ అదాలత్ ద్వారా కొత్త జీవితాన్ని ప్రసాదించేందుకు న్యాయశాఖ పని చేస్తుందన్నారు. అధిక సంఖ్యలో రాజీపడదగిన క్రిమినల్, సివిల్, బ్యాంకులకు సంబంధించి కేసులను లోక్అదాలత్‌లో ఇరు పార్టీల అంగీకారంతో పరిష్కరించుకోవాలని సూచించారు.

# సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా స్వస్తు నారీ స్వశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమం

### - రంగారెడ్డి జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటేశ్వరరావు



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా స్వస్తు నారీ స్వశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ శివరాం పల్లి లోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారుల, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న స్వస్తు నారీ స్వశక్తు పరివార్ అభియాన్ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లాలో కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 17 నాడు మరియు అక్టోబర్ రెండో తేదీలలో మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని, సెప్టెంబర్ 18 నుండి అక్టోబర్ ఒకటో తేదీ వరకు ప్రతిరోజు 10 ఆరోగ్య క్యాంపులు స్పెషలిస్టు వైద్యులచే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. 04 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 04 ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు ,01 సామాజిక ఆరోగ్య కేంద్రం మరియు 01 ప్రైవేటు ఆసుపత్రి లలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నారు. హెల్త్ క్యాంపు లలో మహిళల ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన అన్ని రకాల వైద్య సేవలు అందించడం జరుగుతుంది ముఖ్యంగా 1. మహిళ ఆరోగ్య సంరక్షణకు స్క్రీనింగ్ ప్రక్రియ. 2. మాతృ మరియు శిశు సంరక్షణ స్క్రీనింగ్. 3. మహిళలకు మరియు యుక్త వయసు బాలికలకు రుతుసంబంధ సమస్యలు పోషకార అవగాహన. 4. టీబి స్క్రీనింగ్ చికిత్స ద్వారా టీబి ముక్తు అభియాన్ కార్యక్రమం మరియు ఇతర స్త్రీలకు సంబంధించినఅన్ని రకాల ఆరోగ్య సమస్యల పరిష్కారం కొరకు హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్యాంపులలో స్పెషలిస్ట్ వైద్యులచే స్క్రీనింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ క్యాంపులలో రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ హెల్త్ క్యాంపులను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నగరాలు, గ్రామాలలోని యువజన సంఘాలు, స్వయం సహాయక మహిళా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రముఖుల సమన్వయంతో నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. మెగా హెల్త్ క్యాంపులు జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం ఇతరు శాఖలు మరియు వివిధ సంఘాల సమన్వయంతో ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ విజయ పూర్ణిమ, డాక్టర్ గీత, డాక్టర్ విజయలక్ష్మి, డాక్టర్ నాగేంద్రబాబు ,డాక్టర్ రాధిక, డాక్టర్ పూనమ్, డాక్టర్ రాకేష్, డెమో శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన భాషకు సన్మానం

### - భాషకు వెల్లువెత్తిన బిజెపి శ్రేణుల అభినందనలు

**యాచారం, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన కొప్పు భాషకు మండల బిజెపి శ్రేణుల అభినందనలు వెల్లువెత్తాయి. బిజెపి రాష్ట్ర కార్యవర్గంలో కార్యదర్శిగా నియమితులవడంతో మండల పరిధిలోని పలువురు బిజెపి నాయకులు కార్యకర్తలు మంగళవారం భాషను తన నివాసంలో కలసి ఘనంగా సన్మానించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భాష మాట్లాడారు. పార్టీ అభ్యున్నతికి అంకిత భావంతో చిత్తశుద్ధితో పనిచేయడం వల్లే తనను గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా నియమించడం పట్ల ఆనందంగా ఉందన్నారు. పార్టీ అభ్యున్నతి కోసం మరింత బాధ్యతగా పనిచేసేలా రాష్ట్ర కార్యదర్శి నియామకం మరిన్ని బాధ్యతల్ని పెంచిందన్నారు.సీనియర్ నాయకుల ఆశీస్సుల వల్లే నాయకులు, కార్యకర్తల సమిష్టి సహకారంతో తను ఈ స్థాయిలో ఉన్నానని చెప్పారు. తన నియామకానికి సహకరించిన



రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అత్యధిక స్థానంలో గెలుపొందేలా కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమంలోసీనియర్ నాయకులు మేకల యాదగిరి రెడ్డి, గోగికర్ రమేష్, గొల్లపల్లి జంగయ్య గౌడ్, పగడాల శ్రీశైలం, మాజి మండల అధ్యక్షులు తాంద్ర రవీందర్, ప్రధాన కార్యదర్శి నడుకుడి కృష్ణ, పల్లపు నరేష్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా గణేశుని నిమజ్జనం

**చేవెళ్ల సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలంలో హిమాయత్ నగర్ గ్రామంలో షాబాద్ విక్రమ్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా వినాయకుని శోభాయాత్ర నిర్వహించారు. శోభాయాత్రలో గ్రామానికి చెందిన నాయకులు పోలీస్ అధికారులు పాల్గొని గణనాథునికి పూజలు నిర్వహించారు. గణనాథుని నిమజ్జన కార్యక్రమంలో విక్రమ్ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. గ్రామస్తులు సంప్రదాయబద్ధంగా కోలాటాలు ఆడుతూ పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ గణనాథుని శోభాయాత్ర నిర్వహించారు. శోభయాత్రలో గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవాలకు సహకరించిన గ్రామస్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు షాబాద్ మధు జిన్నారం సరస్వతి జిన్నారం మధు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నిమర్జనం సందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.





## వీధి దీపాలు ఏర్పాటు చేయాలని వినతి

**మేడ్చల్, సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ పట్టణంలోని బస్ డిపో నుండి కిష్టాపూర్ గ్రామం వెళ్లే దారిలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం అర్చన కాలనీవాసులు మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ చంద్ర ప్రకాష్ కు వినతి పత్రాన్ని అందజేశారు. మేడ్చల్ బస్ డిపో నుండి కిష్టాపూర్ వరకు వీధి దీపాలు లేకపోవడంతో వాహనదారులకు, పాదచారులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని వినతి పత్రంలో పేర్కొన్నారు. చీకటిగా ఉండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని వీధి దీపాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అర్చన సేవ సమితి అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, కాలనీవాసులు హనుమంత రెడ్డి, మన్మధరావు, కమలాకర్ రెడ్డి, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి చెడు పాలన ప్రజల పాలిట శాపం

## -సిటిజన్ ఫోరం, జన్ సేవా సంఘ్, అభిప్రయ్ సంస్థల ఆందోళన




**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** : తెలంగాణలో పాలనా దుస్థితిపై సిటిజన్ ఫోరం తెలంగాణ, జన్ సేవా సంఘ్ హైదరాబాద్, అభిప్రయ్ హైదరాబాద్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేసాయి. అవినీతి, చెడు పాలన-ప్రజల పాలిట శాపం మారిందని ఆందోళన వ్యక్తం చేశాయి. మంగళవారం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం సిటిజన్ ఫోరం, జన్ సేవా సంఘ్, అభిప్రయ్ ప్రతినిధులు రాజీవ్ చౌబే, బినిత్ సింగ్, విడి. చౌబే, మదన్ లాల్ రావల్, సీతారాం ఠాకూర్, ఎల్.ఎమ్ చౌదరిలు మాట్లాడుతూ అధికారులు అందుబాటులో లేకపోవడం, అవినీతి, రెడ్-టేపిజం నిర్మూలించబడకపోతే, తెలంగాణ ప్రజలు బాధపడుతూనే ఉంటారని అన్నారు. నిజమైన పురోగతి అస్పష్టంగానే ఉంటుందన్నారు. పాలనలో సమగ్రత, సామర్థ్యం, జవాబు దారీతనం పునరుద్ధరించడానికి తెలంగాణ జైళ్ల శాఖ 6 సంవత్సరాల క్రితం చేసినట్లుగా, అవినీతి, రెడ్-ట్యాపిజంను తనిఖీ చేయడానికి విభాగాధిపతులు(హెచ్ఓడీలు) ప్రత్యక్ష బాధ్యత వహించాలన్నారు. ఏసీబీ పట్టుకుని ఛార్జ్ షీటు చేసిన అధికారులను ఫీల్డ్ అసైన్మెంట్లలో నియమించ కూడదన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల అంతర్గత విచారణలు, బాహ్య సర్వేలు, అవగాహన ఆడిట్లను నిర్వహించడానికి ప్రతి విభాగంలో చురుకైన విజిలెన్స్ విభాగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఫైల్ క్లియరెన్స్ కోసం కాలపరిమితిని నిర్ణయించాలని, జాప్యాలు విచారణకు దారితీయాలన్నారు. అధికారుల జవాబుదారీతనం నిర్ణయించాలన్నారు. ఫైల్ ను కాలపరిమితికి మించి పెండింగ్ లో ఉంచిన అధికారుల నుండి జీతం తగ్గించాలన్నారు. అలాగే సీనియర్ అధికారులతో కూడిన క్రియాత్మక నియంత్రణ గదిని పౌరుల సమర్థవంతమైన ఫిర్యాదుల పరిష్కారం కోసం ఏర్పాటు చేయాలన్నారు. అర్థరహిత ప్రజా దర్బార్లను ఉద్దేశపూర్వకంగా చేయాలని డిమాండ్ చెసారు. ఈ సమావేశంలో ప్రతినిధులు మొహమ్మద్ మునవర్, శ్రీనివాస్ యాదవ్, దినేష్ చందన్, సుమిత్ చౌబే, సుబోధ్ సింగ్, హరి సింగ్, సుశీల్ శ్రీవాస్తవ్, ఎకె. మిశ్రా, రాజీవ్ కుమార్, వినోదా లక్ష్మీ, గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే నిరంతరం కృషి

## వర్కింగ్ జర్నలిస్టులందరూ సభ్యత్వ నమోదు చేసుకోవాలి టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్ రాజ్ గౌడ్



**శామీర్ పేట్, సెప్టెంబర్ 09, (ప్రజాజ్యోతి)** జర్నలిస్టుల సంక్షేమానికి టీయూడబ్ల్యూజే నిరంతరం పని చేస్తున్నదని టీయూడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాల్ రాజు గౌడ్ అన్నారు. మంగళవారంశామీర్ పేట్ ప్రెస్ క్లబ్ లో జరిగిన టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు 21 మంది పూర్తి చేసిన సభ్యత్వ నమోదు ఫారంలను వారు స్వీకరించారు. వర్కింగ్ జర్నలిస్తులందరు యూనియన్ లో సభ్యత్వ నమోదు చేసుకోవాలని అన్నారు. సభ్యత్వ నమోదు చేసుకున్న సభ్యులకు ఐడి కార్డు, జిల్లా డైరీ, భావస్వేచ్ఛ మాసపత్రిక అందజేయడం జరుగుతుందని తెలిపారు. అర్హులైన పాత్రికేయులకు అక్రిడియేషన్ కార్డులు, విలేకరుల కుటుంబాలకు ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాప్రధాన కార్యదర్శి జీ. వెంకట్రాంరెడ్డి, కార్యవర్గ సభ్యులు వాసాలమర్రి నర్సింహా రావు, సింగిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా నాయకులు దేశం కృష్ణ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు క్యాతం రవి, ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రభాకర్ యాదవ్, ఉపాధ్యక్షులు మంచాల శేఖర్, సింగం పవన్ కుమార్, కార్యవర్గ సభ్యులు , బూడిద రవీందర్ గౌడ్, శ్రీహరి,మేడిపల్లి చిన్న, శ్రవణ్ కుమార్, సభ్యులు తాటి కొండ రవి గౌడ్, పెరుగు శ్రీనివాస్ యాదవ్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియాతో పంటల్లో అధిక దిగుబడులు

## జిల్లా వ్యవసాయ అధికారి ఉష

## యూరియా కోసం రైతులెవరు ఆందోళన చెందవద్దు

## ఎఈఓల వద్ద పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

## ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన



**యాచారం, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి):** యూరియా కోసం రైతులెవరు ఆందోళన చెందవద్దని ప్రతి రైతుకు యూరియా అందుతుందని జిల్లా వ్యవసాయ అధికారి ఉషా, మండల వ్యవసాయ అధికారి రవినాథ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ ను తనిఖీ చేసి అనంతరం మండల వ్యవసాయ అధికారి రవినాద్ ఆధ్వర్యంలో రైతు వేదిక వద్ద రైతులతో సమావేశం నిర్వహించారు. ఎరువుల వాడకంపై, పంటల నమోదులో రైతులకు అనగహన కల్పించారు. మరో రెండు మూడు రోజుల వ్యవధిలో యూరియా ఎరువులు రానున్నట్లు చెప్పారు. కాంప్లెక్స్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. కాంప్లెక్స్ ఎరువుల్లో కూడా యూరియాలో ఉన్న నత్రజని ఉంటుందని కాంప్లెక్స్ ఎరువులు అన్ని పంటలలో వాడొచ్చన్నారు. రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద నమోదు చేయించాలని సూచించారు. లిక్విడ్ రూపంలో ఉండే నానో యూరియా రవాణ, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉండడంతోపాటు రైతులకు ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందన్నారు. పంటలో పిలకలు వచ్చే దశ నుంచి నానో యూరియా పిచికారి చేయాలని వ్యవసాయ నిపుణులు చెబుతున్నారని అన్నారు. నానో యూరియా వాడకంతో వరి, మొక్కజొన్న, ప్రత్తి, జొన్న , కంది, పండ్ల, కూరగాయల పంటల్లో మంచి దిగుబడులు వస్తాయన్నారు. రైతుల ఇప్పటికే తక్కువ వ్యయంతో ఎక్కువ ప్రయోజనం పొందుతున్నారని అన్నారు. రైతులంతా నానో యూరియా, నానో డీఏపీలను వాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

# అజిత్ నగర్ శ్రీ గణేష్ యువసేన యూత్ అసోసియేషన్ శోభ యాత్ర

## - వేలంపాటలో వినాయకుని లడ్డు దక్కించుకున్న తలారి దిశాంత్ ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్

## వినాయకుని లడ్డు ప్రసాదం 4 లక్షల రూపాయలు

**మొయినాబాద్: సెప్టెంబర్09 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మండల పరిధిలోని అజీజ్ నగర్ గ్రామంలో శ్రీ గణేష్ యువసేన యూత్ అసోసియేషన్ శోభయాత్ర అంగరంగ వైభవంగా సోమవారం సాయంత్రం జరిగింది, అదే గ్రామానికి చెందిన శ్రీ మణికంఠ రియల్ ఎస్టేట్ ప్రోపరేటర్స్ తలారి దిశాంత్ ముదిరాజ్ మరియు పెద్ది మల్లేష్ ముదిరాజ్, వినాయకుని లడ్డు వేలంపాటలో దక్కించుకుంటున్నాడు, 4 లక్షల రూపాయలు లడ్డు ప్రసాదాన్ని కైవసం చేసుకున్నారు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు దిశాంత్ కుటుంబ సభ్యులకు శాలువాతో సన్మానం చేశారు, ఈ కార్యక్రమంలో అజిత్ నగర్ గ్రామ పెద్దలు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు,



# ఘనంగా మహిళ అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి జన్మదిన శుభసందర్భంగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ రాజ్యలక్ష్మి ని శాలువతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో శేర్లింగంపల్లి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చంద్రిక ప్రసాద్, 121 డివిజన్ ప్రెసిడెంట్ జ్యోతి, 122 డివిజన్ ప్రెసిడెంట్ నాగమణి, 123 డివిజన్ ప్రెసిడెంట్ విమల, మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ సుప్రజ, నాయకురాళ్లు సౌందర్య, లావణ్య, లక్ష్మమ్మ, పుట్టం దేవి, వల్లి రమణ, నాగ లక్ష్మీ, లక్ష్మీ, మణెమ్మ, సురేఖ, సరితా, జాబీన్, యస్మిన్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కవి కాళోజీ జీవితం ఆదర్శం

## -తూముకుంట కమిషనర్ ఎం ఎన్ ఆర్ జ్యోతి....



**శామీర్ పేట్, సెప్టెంబర్ 09, (ప్రజాజ్యోతి)** ప్రజాకవి కాళోజి నారాయణరావు జీవితం ఆదర్శం అని తూముకుంట మున్సిపల్ కమిషనర్ ఎం.ఎన్. ఆర్ జ్యోతి అన్నారు. మంగళవారం కాళోజీ నారాయణరావు 111 వ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిజాం పాలకులకు వ్యతిరేకంగా ఆయుధ గళం ఎత్తారాని, జైలుకెళ్లినా, ఆయన లో పోరాట స్ఫూర్తి తగ్గలేదని అన్నారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వందరోజుల కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి, 100 రోజుల కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి సిబ్బందికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపి,శామీర్ పేట వార్డు కార్యాలయ సిబ్బందికి ఈఎస్ఐ కార్డులు, సబ్బులు నూనెలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ నెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి, మేనేజర్ శ్రావణ్ కుమార్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ కన్నేశ్వరరావు, వార్డ్ ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పోచారంలో మాజీ మంత్రి మల్లారెడ్డి జన్మదిన వేడుకలు



**ఘట్ కేసర్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ బ్రిడ్జి వద్ద పోచారం మున్సిపల్ భారత్ రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చమకూర మల్లా రెడ్డి జన్మదిన వేడుకలు పోచారం మున్సిపల్ భారత్ రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు, అనంతరం కేక్ కట్ చేసి బాణాసంచా పేల్చి స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి ఆధ్వర్యం లో నీలిమ హాస్పిటల్ లో పండ్లు బ్రెడ్డు ప్యాకెట్లను పంచి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో అద్యక్షులు మందాడి సురేందర్ రెడ్డి, కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, మాజీ వైస్ చైర్మన్ రెడ్డియా నాయక్, మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయి రెడ్డి, మెట్టు బాల్ రెడ్డి, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సుర్వి రవీందర్ గౌడ్, నాయకులు సత్తి రెడ్డి, సుర్వి శ్రీనివాస్ గౌడ్, అబ్బావతి నర్సింహా, మోటుపల్లి శ్రీనివాస్, బైరా ఐలయ్య,అక్రమ్ అలీ దాసరి శంకర్, జితేందర్ నాయక్,కే, ఎం రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,సామల సందీప్ రెడ్డి , పయ్యావుల లక్ష్మీ,నరేందర్, కొమ్మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జవాజి అశోక్, రాఘవేందర్ రెడ్డి,కొమ్ముల ప్రశాంత్, ప్రవీణ్ ఉపేందర్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,

## శ్రీకాళహస్తిలో మాజీ మంత్రి పూజలు



**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి )**మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకుర మల్లారెడ్డి జన్మదినం సందర్భంగా శ్రీ కాళహస్తి లోని శ్రీ కాళహస్తీశ్వర ఆలయం లో సతీసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం స్వామి వారిని దర్శించికొని పట్టు వస్త్రాలు సమర్పించి భక్తులకు స్వీట్లు పంచి పెట్టారు,

## ఫోటో ఎక్స్పో ప్రదర్శనను విజయవంతం చేయాలి



**యాచారం, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి)**: ఫోటో ఎక్స్పో ప్రదర్శన విజయవంతం చేయాలని ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం నాయకులు అన్నారు. తెలంగాణ ఫోటో, వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మాల్ లో ఫోటో ఎక్స్పో పోస్టర్లను ఆవిష్కరించారు. సెప్టెంబర్ 19, 20, 21న మూడు రోజులపాటు ఫోటో ఎక్స్పో ప్రదర్శన జరగనుందన్నారు. వీడియోలతోనూ, ఫోటోలతోను జ్ఞాపకాలు ఏవైనా పదిలంగా ఉంటాయని మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఫోటోలు, వీడియోలు మరింత ఆకర్షణీయంగా రూపొందించడంలో మెలకువల్ని ఎక్స్పోలో ప్రదర్శించనున్నట్లు తెలిపారు. మూడు రోజుల ఎక్స్పో ప్రదర్శనలో ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లంతా అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. మండల అధ్యక్షులు వెలుగు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బొడ రాజు, ఉపాధ్యక్షులు మస్కు గిరి, జిల్లా కోశాధికారి ఏర్పుల మల్లేష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

అజిత్ నగర్ శ్రీ గణేష్ యువసేన యూత్ అసోసియేషన్ శోభ యాత్ర

## దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ...



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** ఈ నెల19న రవీంద్రభారతిలో దళిత జర్నలిస్ట్ ఫోరం10వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని దళిత జర్నలిస్ట్ ఫోరం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ నివాసంలో దళిత జర్నలిస్ట్ ఫోరం మహాసభల పోస్టర్ ను డిజెఎఫ్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. గత10సంవత్సరాల కాలంలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలలో దళిత జర్నలిస్ట్ ఫోరం సభ్యులకు తీరని అన్యాయం జరిగిందని ఎమ్మెల్యే కు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా డిజెఎఫ్ సభ్యులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ సబలకు రాష్ట్రంలో ఉన్న దళిత జర్నలిస్టులందరు హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిజెఎఫ్ రాష్ట్ర నాయకులు రాములు,ఉపాధ్యక్షులు మీసాల ఎల్లేష్,హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు దొమ్మాటి శివకుమార్,కార్యవర్గ సభ్యులు యాదగిరి,రఘురాజు ,శ్రీకాంత్,రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# దొరికిన ఫోన్లో ఫోన్ పే ద్వారా 6లక్షల 1 5వేలు స్వాహా....

### - కొత్త సిమ్ వాడకపోవడంతో నిందితునికి అవకాశం..

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 9 (ప్రజాజ్యోతి)** ఈనెల 2న బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ సమీపంలోని బస్ స్టాప్ లో హైదరాబాద్ నుండి నాందేడ్‌కు వెళ్లే బస్ లో నిజాంబాద్ జిల్లా బోధన్ కు చెందిన ఎం ప్రసాద రావు అనే ప్రయాణికుడి సెల్ ఫోన్ పోగొట్టుకున్నాడని సిఐ తిరుపతి రాజు,ఎస్ఐ శివ శంకర్ లు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొద్దిదూరం ప్రయాణించిన అనంతరం తన సెల్ ఫోన్ పోయింది అని గుర్తించిన బాధితుడు బోధన్‌కు వెళ్లి,మొబైల్ నంబర్‌ను బ్లాక్ చేసి,అదే నంబర్‌తో కొత్త సిమ్ తీసుకున్నాడు,కానీ అతని వద్ద సెల్ ఫోన్ లేకపోవడంతో అతను సిమ్‌ను ఉపయోగించలేదు. ఈనెల 6న సాయంత్రం 4గంటలకు అతను ఒక కొత్త ఫోన్ కొనుగోలు చేసి,ఫోన్‌లో సిమ్ పెట్టి తన ఫోన్‌ను తనిఖీ చేసినప్పుడు,అతనికి బ్యాంకు నుండి చాలా మెసేజ్ లు వచ్చాయని,ఆ సందేశాలను తనిఖీ చేసినప్పుడు,అతని కెనరా బ్యాంక్ నుండి 4లక్షలు,మరో బ్యాంక్ ఖాతా నుండి మరో 2లక్షల15వేలు ఖర్చు అయినట్లు సందేశాలు వచ్చాయని బాధితుడు తెలిపాడు. బాధితుని ఖాతాల నుండి ఫోన్ పే యాప్ ద్వారా డబ్బులు డెబిట్ అయ్యాయని గ్రహించిన బాధితుడు తన ఫోన్‌ను దొంగిలించిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకొని,నిందితుడు కాజేసిన 6లక్షల15వేలు రికవరీ చేసి తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేసినట్లు పోలీసులు తెలిపారు. బాధితుని సెల్ ఫోన్ పోయినప్పుడు మరో సిమ్ తీసుకొని కొత్త ఫోన్లో వాడకపోవడం వల్లనే నిందితునికి అవకాశం దొరికిందని పోలీసులు పేర్కొన్నారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# బయ్యారం ఉక్కుపై కేంద్రం విముఖత సరికాదు

### -ఆలిండియా జైహింద్ పార్టీ అధ్యక్షుడు దశరథరామ రెడ్డి



**హైదరాబాద్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** : బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని ప్రారంభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆలిండియా జైహింద్ పార్టీ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. దశరథరామ రెడ్డి హెచ్చరించారు. బయ్యారం ఉక్కుపై కేంద్రం, రాష్ట్రం విముఖత చూపించడం సరికాదని, బయ్యారం ఉక్కు తెలంగాణ హక్కు అని అన్నారు. ఈ మేరకు హైదరాబాద్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. బయ్యారం ఉక్కు కర్మాగారాన్ని ప్రారంభిస్తే 50 వేల మందికి ఉద్యోగాలు వస్తాయని, అంతేకాకుండా రూ. 2 లక్షల కోట్ల పైనే ముడి ఖనిజం ఉందని ప్రభుత్వం అంచనా వేసిందని గుర్తుచేశారు. ఎన్నికల ముందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హామీలు ఇచ్చి ఇప్పటి వరకు ఆ ఊసే ఎత్తక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. అనంతరం మహాకవి జాషువా అవార్డు గ్రహీత సంగీతం రాజలింగంను ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో సర్వయ్య, ప్రొ. రమణ, వెంకటేశ్వరరావు, సంగీతం రాజలింగం, డా. రాజేష్ కుమార్, నాగేశ్వర్ రావు, బాల్ రాజు, బాలస్వామి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు ఆహార ధాన్యాల సేకరణ సంస్కరణలపై

### - హైదరాబాద్‌లో జరిగిన ఏడో రాష్ట్రస్థాయి వర్క్‌షాప్




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి)**:ఆహార ధాన్యాల సేకరణ వ్యవస్థలో సామర్థ్యం, పారదర్శకత, డిజిటల్ ఏకీకరణను పెంపొందించే దిశగా కొనసాగుతున్న జాతీయ కార్యక్రమంలో భాగంగా.. కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ విభాగం (డీఎఫ్‌పీడీ) తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు కలిపి ఏడో రాష్ట్రస్థాయి వర్క్‌షాప్‌ను మంగళవారం (సెప్టెంబర్ 9) హైదరాబాద్‌లో నిర్వహించింది. ఈ వర్క్‌షాపును ఆహార, ప్రజా పంపిణీ విభాగం కార్యదర్శి, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వ ఆహారం, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల ముఖ్య కార్యదర్శి, డీఎఫ్‌పీడీ సంయుక్త కార్యదర్శి, కర్ణాటక ప్రభుత్వ ఆహారం, పౌర సరఫరాలు, తూనికలు, కొలతల విభాగ కార్యదర్శి, ఎఫ్‌సీఐ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (దక్షిణ) తో పాటుగా డీఎఫ్‌పీడీ, భారత ఆహార సంస్థ, తెలంగాణ, కర్ణాటక పౌర సరఫరాల కార్పొరేషన్లకు చెందిన ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆహార ధాన్యాల సేకరణ, పంపిణీ వ్యవస్థలో అధిక సామర్థ్యం, పారదర్శకత సాధించడానికి వివిధ విభాగాలు, సంబంధిత అధికారుల మధ్య సహకారాన్ని మెరుగుపరిచేందుకు ఈ పోర్టళ్లను ఒకే వేదికపైకి తీసుకురావడమే ఈ వర్క్‌షాపు లక్ష్యమని డీఎఫ్‌పీడీ కార్యదర్శి తెలియజేశారు. ప్రధానంగా... లోటు ఉన్న జిల్లాల్లో నిల్వ, మిల్లింగ్ సామర్థ్యాలను పెంచాల్సిన అవసరాన్ని వివరించారు. సమగ్రమైన క్షేత్ర స్థాయి తనిఖీల ఆధారంగా సబ్సిడీ ఆహార ధాన్యాలను పొందేందుకు అనర్హులైన కార్డుదారులను తొలగించి, అవసరమైతే అర్హత కలిగిన కొత్త లబ్ధిదారులను చేర్చాలని రాష్ట్రం అభ్యర్థించింది. రాష్ట్రంలో చేపడుతున్న సేకరణ కార్యకలాపాలు, వినియోగదారులకు నాణ్యమైన బియ్యం రకాలను సరఫరా చేయడం, వ్యవస్థలో అక్రమాలను నిరోధించడం గురించి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివరించారు. అలాగే.. కేంద్రం, తెలంగాణ ప్రభుత్వాల ఉమ్మడి లక్ష్యాల మధ్య సమన్వయం ఉండేలా రాష్ట్రం నుంచి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆహార ధాన్యాల సేకరణకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో రాష్ట్రాల వారీగా వర్క్‌షాపుల్ని నిర్వహిస్తున్న భారత ప్రభుత్వానికి తెలంగాణ ఆహారం, పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల విభాగం ముఖ్య కార్యదర్శి కృతజ్ఞతలు తెలిపారు. సేకరణ ప్రక్రియను మెరుగుపరచడానికి, సేకరిస్తున్న ధాన్యం నాణ్యతను మెరుగుపరచడానికి పౌరసరఫరాల కార్పొరేషన్ అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులను ఆయన వివరించారు. అలాగే, తెలంగాణలో ఉత్పత్తి అయిన నాణ్యమైన బియ్యానికి దేశంలోని అనేక రాష్ట్రాల నుంచి మాత్రమే కాకుండా.. విదేశాల నుంచి డిమాండు ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ (టీజీఎస్సీఎస్సీఎల్), తెలంగాణ రాష్ట్ర సహకార మార్కెటింగ్ ఫెడరేషన్ (మార్క్‌ఫెడ్), కర్ణాటక ఆహార, పౌర సరఫరాల కార్పొరేషన్ (కేఎఫ్‌సీఎస్‌సీ) తదితర సేకరణ సంస్థల్లో రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో పనిచేస్తున్న 200 మంది అధికారులు పాల్గొన్నారు. సామర్థ్య నిర్మాణం, విజ్ఞాన వినిమయం, సేకరణ విధానాలు, డిజిటల్ సంస్కరణలపై అవగాహన పెంపొందించడంపై ఈ వర్క్‌షాపు దృష్టి సారించింది. ఆహార ధాన్యాల సేకరణలో 18 ప్రధాన రాష్ట్రాలకు సేకరణ సంస్కరణలపై ఆహారం, ప్రజా పంపిణీ విభాగం నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి వర్క్‌షాపుల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# చెట్టుకు నూతన జీవం పోసిన ట్రాఫిక్ పోలీసులు...

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఏరియాలో పోస్టాఫీస్ నుండి సేఫ్ ఎక్స్‌ప్రెస్ వరకు రోడ్డుపై ఉన్న ఒక తుమ్మచెట్టు వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగిస్తు,ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. నగర ప్రజల సౌకర్యార్థం హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్,ఆదేశాల మేరకు,ట్రాఫిక్ శాఖ జాయింట్ కమిషనర్ జోయెల్ డేవిస్ పర్యవేక్షణలో,ట్రాఫిక్ 1డిప్యూటీ కమిషనర్ రాహుల్ హెగ్డే మార్గదర్శకత్వంలో,అదనపు డిప్యూటీ కమిషనర్ సి వేణుగోపాల్ రెడ్డి పర్యవేక్షణలో మంగళవారం ఆ చెట్టును సేఫ్ ఎక్స్‌ప్రెస్ నుండి బాపూజి నగర్ వైపు వెళ్లే రోడ్డుకు కుడివైపు స్థానిక ఆర్మీ అధికారుల సహకారంతో విజయవంతంగా పునఃస్థాపన చేసినట్లు నార్త్ జోన్ ట్రాఫిక్ ఎసిపి శంకర్ రాజ్ తెలిపారు. ఈ ప్రాంతంలో రోడ్డు పక్కగా వాహనాలు రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న చెట్టును తొలగించడంతో వాహనాల రాకపోకలు సులభతరం కావడంతో పాటు ప్రయాణికుల భద్రత మెరుగుపడిందని,అదేవిధంగా నగర పచ్చదనాన్ని కాపాడుతు చెట్టును తిరిగి కొత్త ప్రదేశంలో మళ్లీ నాటినట్లు తెలిపారు. భవిష్యత్తులోను ఆ చెట్టు పెరగడానికి తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బేగంపేట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ అదనపు ఇన్‌స్పెక్టర్ జి జానకి రాం,ఎస్ఐ పి విజయకాంత్,ఆర్మీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## వినాయక లడ్డూను కైవసం చేసుకున్న శ్రీకాంత్ కు ఘన సన్మానం



**హైదరాబాద్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి) :** జియాగూడ లోని ఇమాంపురలో నవభారత సంఘం ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాల్లో గణేషుడికి 11 రోజులపాటు నైవేద్యంగా సమర్పించిన భారీ పవిత్ర లడ్డూను వినాయక నిమజ్జనం రోజున నిర్వహించిన వేలం పాటలో ప్రముఖ సంఘ సేవకులు మానవతావాది కుమ్మరి కుంట్ల శ్రీకాంత్ రూ. 1. 15 లక్షలకు కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే. తాను కైవసం చేసుకున్న లడ్డూతో ఊరేగింపు నిర్వహించిన కుమ్మరి కుంట్ల శ్రీకాంత్ను తెలంగాణ ఉద్యమకారులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత, నవభారత సంఘం మాజీ ఉపాధ్యక్షులైన చాట్ల బాబు(సి. బాబు), జియాగూడ ఇందిరానగర్ లోని ఆది జాంబవ సంక్షేమ సంఘం అధ్యక్షులు కేశవ్, ప్రధాన కార్యదర్శి తేజేందర్, కోశాధికారి మ్యాతరి సాయికుమార్(విక్కీ), ఉపాధ్యక్షులు ఎం. వెంకటేష్, సలహాదారులు పాలెం వెంకటేష్, జి. చెన్నయ్య తదితరులు కూడా శ్రీకాంత్ ను ఘనంగా సన్మానించారు. పవిత్ర వినాయక లడ్డూను వేలంపాటలో భారీ మొత్తానికి దక్కించుకోవడం శ్రీకాంత్ కుటుంబీకుల అదృష్టంగా ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ ఇమాంపురాలోని అమ్మవారి దేవాలయంలో వస్తివాస్తులతో కలిసి కుటుంబీకులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ కుమార్, శ్రీకాంత్ సోదరులు, నవభారత సంఘం అధ్యక్షులు మధిర సత్యనారాయణ, ప్రతినిధులు వినయ్ కుమార్, జస్వంత్ కుమార్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేదప్రజల వైద్యానికై కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేక శ్రద్ధ...



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** నిమ్స్ ఆసుపత్రిలో వైద్య ఖర్చుల కోసం నియోజకవర్గంలోని మోండా డివిజన్ అంబేద్కర్ నగర్ కు చెందిన గణపాక ప్రభాకర్ కు 2లక్షల 50వేల రూపాయలు,మల్కాజ్ గిరి జె యల్ ఎన్ ఎస్ నగర్ నకు చెందిన ముదావత్ శ్రీను నాయక్ కు 1లక్ష రూపాయలు మొత్తం 4లక్షల విలువ గల 2ఎల్ ఓ సి లు మంజూరు అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ మంగళవారం తుకారాం గేట్ లోని ఎమ్మెల్యే నివాసంలో పేషెంట్స్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పేద ప్రజల వైద్యం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపిస్తుందని,కార్పొరేట్ వైద్యానికి ధీటుగా ప్రభుత్వ వైద్యశాలలోను మంచి వైద్యం అందిస్తుందని,పేద ప్రజలు వైద్యం కోసం ఎటువంటి వ్యయ ప్రయాసలకు గురికావొద్దని,వైద్య సహాయం కోసం ఏ సమయంలోనైనా తనను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

## పరిశుభ్రత సమాజం కోసం చెత్త సేకరణ రిక్షాల పంపిణీ

### -జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్‌లో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి కాస్మోపాలిటన్ కాలనీలో శానిటేషన్ సిబ్బందికి చెత్త సేకరణ రిక్షాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ..స్వచ్ఛ భారత్%–%స్వచ్ఛ హైదరాబాద్ లక్ష్యాన్ని నెరవేర్చే క్రమంలో శానిటేషన్ సిబ్బందికి అవసరమైన పరికరాలు, వనరులు అందించడం అత్యంత కీలకమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యం, కాలనీల పరిశుభ్రత కోసం రోజూ కష్టపడుతున్న సిబ్బందికి ఇలాంటి సౌకర్యాలు అందించడం ద్వారా వారి పనితీరు మరింత మెరుగుపడుతుందని అన్నారు. ప్రజలు కూడా పరిశుభ్రత పట్ల మరింత చైతన్యంతో ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ డి ఈ నీలిమ, జవాన్ శ్రీనివాసరావు, ఎస్ ఎఫ్ ఏ లు పాల్గొన్నారు.

# ఫిజియో థెరపిస్టులు కనిపించని వైద్యులు

### -లయన్స్ క్లబ్ 320-ఎ జిల్లా క్యాబినెట్ కార్యదర్శి తాళ్ల అంజయ్య



**హైదరాబాద్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** : మానవ శరీర కదలికలకు ఫిజియోథెరపీ ఎంతగానో ఉపయోగ పడుతుందని, దీంతో రోగులు ఉపశమనం పొంది ఆరోగ్య వంతులు అవుతున్నారని 320–ఎ జిల్లా లయన్స్ క్లబ్ క్యాబినెట్ సెక్రటరీ తాళ్ల అంజయ్య అన్నారు. ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ లయన్స్ క్లబ్ హాల్లో జరిగిన ఫిజియోథెరపిస్టులను ఆయన సన్మానించి ప్రసంగించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అపూర్వ క్లబ్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం అధ్యక్షులు డాక్టర్ సూర్య నారాయణ మాస్టర్ ఆధ్వర్యంలో జరిగింది. రోగులకు ఆయా సంబంధిత డాక్టర్లు ఆపరేషన్ చేసిన తర్వాత రోగి కోలుకునేందుకు ఫిజియోథెరపిస్టు నెలల తరబడి సేవలు అందించడం వల్ల రోగులు త్వరితగతిన కోలు కోవడం జరుగుతుందన్నారు. రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ నైనా దేవి మాట్లాడుతూ రోగికి ఒక స్నేహితుడిగా, బంధువుగా మారిపోయి సేవలు అందిస్తారని అన్నారు. రోగుల ఇళ్లకు వెళ్లి వారు సేవలు అందించడం రోజురోజుకు పెరుగుతుందని దీంతో వారికి ఆదరణ గౌరవం పెరిగిందన్నారు. అపూర్వ లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్య నారాయణ మాస్టర్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అపూర్వ ఆధ్వర్యంలో తాము ఎల్లవేళలా ఆపదలో ఉన్న వారికి, పేద ప్రజలకు, విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. సేవలందిస్తున్న డాక్టర్లకు తాము ప్రతి సంవత్సరం సన్మానించి వారిని ప్రోత్సహిస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో ఏదైనా లైన్స్ క్లబ్ నుంచి సహాయ సహకారాలు కావాలంటే తాము ఎల్లవేళలా ముందుంటామని వివరించారు. యోగా మాస్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఫిజియోథెరపిస్టులు తెర వెనక ఆస్పత్రుల్లో సేవలు అందిస్తుంటారని వారికి తాము అండగా ఉంటామని వివరించారు. లయన్స్ క్లబ్ జిల్లా డైరీ చీఫ్ ఎడిటర్ పవన్ కుమార్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో తాము తరచూ పేద ప్రజలకు సేవలు అందించే వైద్యులకు తాము ఏ విధమైన సహకారానికైనా ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ రీజన్ చైర్పర్సన్ మా శంకర్, ఫిజియోథెరపిస్ట్ రాష్ట్ర స్థాయి కార్యవర్గ సభ్యులు శ్రీదేవి శ్రీకాంత్, కిషోర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో 56 ఫిజియోథెరపిస్టులను సన్మానించారు.

# మాదక ద్రవ్యాలను నిరోధించడమే ఆర్పీఎఫ్ ప్రధాన లక్ష్యం.



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 9 (ప్రజా జ్యోతి)** 2025సంవత్సరంలో 4కోట్ల17లక్షల విలువైన మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకుని, 84మంది నిందితులను అరెస్టు చేసినట్లు సికింద్రాబాద్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఆలకుంట నవీన్ కుమార్ తెలిపారు .మంగళవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ లో ఆర్పీఎఫ్ శాఖ అధికారులు సిబ్బంది విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సికింద్రాబాద్ డివిజన్ లో ఆర్పీఎఫ్ ఆపరేషన్ నార్కోస్ విజయవంతంగా నిర్వహిస్తుందని తెలిపారు. భారత రైల్వేలో రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ ఇటీవలి కాలంలో మాదకద్రవ్యాల కేసులను గుర్తించడంలో,పట్టుకోవడంలో ప్రాముఖ్యతను సంతరించుకుందని అన్నారు. 2019 ఏప్రిల్ నుండి ఎన్ డి పి ఎస్ చట్టం కింద ఈ అక్రమ వ్యాపారాన్ని నియంత్రించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు చురుకుగా దోహదపడుతోందిని అన్నారు. ఎన్ డి పి ఎస్ ముప్పు,రైలు ద్వారా మాదకద్రవ్యాల అక్రమ రవాణాను కట్టడి చేయడానికి,ఆపరేషన్ నార్కోస్ ప్రారంభించినట్లు తెలిపారు. రైల్వేల ద్వారా మాదకద్రవ్యాల ఉత్పత్తుల క్యారియర్లు,రవాణాదారులపై ఆర్ పి ఎఫ్ సికింద్రాబాద్ డివిజన్ ఆర్ పి ఎఫ్ అధికారులు,సిబ్బంది ఈ అక్రమ వ్యాపారంలో పాల్గొన్న మాదకద్రవ్యాల వ్యాపారులను లక్ష్యంగా చేసుకొని,ఎన్ సి బి,ఇతర చట్ట అమలు సంస్థల సమన్వయంతో రైళ్లలో దేశవ్యాప్తంగా గుర్తించబడిన బ్లాక్ స్పాట్‌లలో తనిఖీలు ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా ఈనెల 6న,నేర నివారణ,గుర్తింపు స్క్వాడ్,సికింద్రాబాద్ డివిజన్,ఆల్ ఉమెన్ ఆర్ పి ఎఫ్ శక్తి బృందం,ఎక్సైజ్ శాఖలతో బృందాలు ఖమ్మం,వరంగల్ సెక్షన్ మధ్య కోణార్క్ ఎక్స్‌ప్రెస్ జనరల్ కోచ్ లో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ తనిఖీలో ఒక ట్రాలీ సూట్‌కేస్ కనుగొన్నామని,ఈ సూట్‌కేస్ నుండి 8లక్షల విలువైన16కిలోల పొడి గంజాయిని స్వాధీనం చేసుకుని,వరంగల్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించినట్లు ఆయన పేర్కొన్నారు. 2024సంవత్సరం సికింద్రాబాద్ డివిజన్ లో 4కోట్ల 42లక్షల విలువైన 69సంఘటనలలో మాదకద్రవ్యాల ఉత్పత్తులను స్వాధీనం చేసుకొని,82మందిని అరెస్టు చేసినట్లు తెలిపారు. మాదకద్రవ్యాల ఉత్పత్తుల స్వాధీనం విలువలో 23. 54శాతం పెరుగుదల అరెస్టు చేయబడిన వ్యక్తుల సంఖ్య మునుపటి సంవత్సరంతో పోలిస్తే 71. 42శాతం పెరిగినట్లు తెలిపారు. మాదకద్రవ్యాలు యువత ఆరోగ్యాన్ని నాశనం చేయడమే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థను,దేశ శ్రేయస్సును కూడా దెబ్బతీస్తాయని,మాదకద్రవ్య వ్యసనం చాలా విస్తృతమైన ప్రభావాలను కలిగి ఉంటుం దని, మాదకద్రవ్యాల వలన ఒక వ్యక్తి శరీరం,మానసిక ఆరోగ్యం రెండింటినీ ప్రభావితం చేస్తుందని,ఈ అక్రమ వ్యాపారంలో పాల్గొన్న మాదకద్రవ్యాల వ్యాపారులను లక్ష్యంగా చేసుకొని వారిని పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి అన్ని శాఖల అధికారులతో రైళ్లలో విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహిస్తు ముందుకు వెళ్తున్నామని తెలిపారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదల కుటుంబాల్లో వెలుగులు



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదల జీవితాల్లో వెలుగులు నిండుతున్నాయని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. అబ్దుల్లాపూర్మెట్ మండలం తుర్కయంజాల్ మున్సిపాలిటీ,పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కి చెందిన పలువురు అనారోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరి వైద్యం కోసం అయ్యే ఖర్చును భరించలేక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని కలుసుకొని తమ గోడును వినిపించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వారి హార్థిక పరిస్థితులను తెలుసుకొని సీఎం రిలీఫ్ ఫండ్ కు అప్లై చేసుకోవలసిందిగా సూచించారు. దీంతో రెండు మున్సిపాలిటీల పరిధిలోని 22 మంది లబ్ధిదారులకు 9. 27. 000( 9 లక్షల 27 వేల రూపాయలు )సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా తొర్రూర్ లోని క్యాంప్ ఆఫీస్ లో పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలోబి బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర్ చారి,మండల పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కందాల రంగారెడ్డి,మాజీ సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాస్, కిషన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కె. వెంకట్ రెడ్డి, ధన్పాల్ రెడ్డి, మూల కిరణ్, అంతటి ధనరాజ్ రాజు నాయక్,రాజ్యాం నాయక్, మరియు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ పీటర్స్ స్కూల్ లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు.



**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ . సెప్టెంబర్ . 9 ( ప్రజా జ్యోతి )** బోయినపల్లి సీతారాం పురం లోని సెయింట్ పీటర్స్ హై స్కూల్ లో గ్రాండ్? పేరెంట్స్ డే వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి సెయింట్ పీటర్స్ హై స్కూల్ డైరెక్టర్ అల్ఫోన్స్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. సమాజంలో విద్యార్థులు ఒత్తిడితో కూడిన విద్యను నేర్చుకుంటున్నారని.. తద్వారా వారు యాంత్రికంగా తయారవుతారని సెయింట్ పీటర్స్ డైరెక్టర్ అల్ఫోన్స్ రెడ్డి అన్నారు. తమ పాఠశాలలో పిల్లలకు ఒత్తిడి లేని విద్యను అందించటమే తమ ధ్యేయమన్నారు. చదువుతో పాటు ఆటపాటల్లోనూ రాణించాలని విద్యార్థులకు సూచించారు. సమాజంలో పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానంతో ఉమ్మడి కుటుంబ వ్యవస్థలు తగ్గుతున్నాయన్నారు. చిన్నచిన్న కుటుంబాల్లో తాతయ్య, అమ్మమ్మలతో పేరెంట్స్?కి దూరంగా జీవిస్తున్నారన్నారు. ఉమ్మడి కుటుంబంలో నానమ్మలు, తాతయ్యల అవసరాన్ని తల్లిదండ్రులు బాల్యంలోనే విద్యార్థులకు తెలియచేయాలని కోరారు. పిల్లలు వారి తాతయ్య, నాన్నమ్మల ప్రేమలో గడపలేకపోవడం వల్ల నైతికవిలువలు తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని అధిగమించేందుకే తమ పాఠశాలలో కుటుంబ వ్యవస్థ గురించి తెలియ చేసేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామని అన్నారు. గ్రాండ్ పేరెంట్స్ తమ మనవళ్ళు, మనమరాళ్ళతో కొద్దిసేపు సరదాగా గడిపారు. పిల్లలు వారందరికీ పాద పూజలు చేసి ఆశీర్వాదం తీసుకున్నారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూసి తాతయ్యలు, నాన్నమ్మలు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమం లో పాటశాల సెక్రటరీ అరుణ రెడ్డి , ప్రిన్సిపాల్ సువర్ణ , గ్రాండ్ పేరెంట్స్ , వెంకట్ రామ్ రెడ్డి ,కరుణ , శ్రీనివాస్ రావు , లక్ష్మి , వసంత , శ్రీనివాస్ రెడ్డి , లతోపాటు పాఠశాల సిబంది పాల్గున్నారు



# కెమోథెరపీ యూనిట్లు ప్రారంభోత్సవం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ వర్చువల్‌గా అన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలోని డే కేర్ కెమోథెరపీ యూనిట్లను ప్రారంభించారు. అన్ని జిల్లాలలో – దీనిలో భాగంగా, 10 పడకల కెమోథెరపీ యూనిట్‌ను జిజిహెచ్ మహేశ్వరంఎహెచ్ వనస్థలిపురం ప్రారంభించారు. కెమోథెరపీ అవసరమైన మొత్తం 266 మంది క్యాన్సర్ రోగులను లిస్ట్ చేశారు మరియు వారికి కెమోథెరపీ జిజిహెచ్ మహేశ్వరం అందుతుంది. అదనంగా, 10 పడకల పాలియేటివ్ కేర్ సెంటర్ కూడా ప్రారంభించబడింది ఈ కార్యక్రమం జి జి హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ బి. నాగేందర్ సర్ మరియు ఏ హెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణ సర్ సమక్షంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్ఎంఓలు డాక్టర్ జయమాల, డాక్టర్ రాజ్ కుమార్ కూడా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జనరల్ సర్జరీ, అనస్థీషియా మరియు మెడికల్ నర్సింగ్ విభాగాల సిబ్బంది ఉన్నారు.

# కాళోజి జీవితం స్ఫూర్తిదాయకం

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత**

**- ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు**



**చేవెళ్ల సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):** ప్రజా కవి పద్మ విభూషణ్ కాళోజి నారాయణరావు జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంచనలత అన్నారు. చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రజా కవి శ్రీ కాళోజి నారాయణరావు 111 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచనలత పాల్గొని మాట్లాడుతూ... ప్రజా కవి కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు అని ఆయన సేవలను కొనియాడారు. విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ రమేష్ బాబు కాళోజి నారాయణరావు చిన్ననాటి సంగతులు భాషపై ఉన్న మక్కువ సాహిత్య సృజనతో పాటు సమాజం మేలు కోసం ఆయన చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. డాక్టర్ ఎం ఏ మల్లిక్ కాళోజి నారాయణరావు రచించిన నా గొడవ ప్రజల మనస్సుల్లో చెరగని ముద్ర వేసిందని, సామాన్యుడే నా దేవుడు అనే నినాదం ఆయనదని.. పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిదన్న స్ఫూర్తితో జీవితమంతా తెలంగాణకు అంకితం చేశారని కొనియాడారు. కాళోజి జయంతి వేడుకలలో విద్యార్థులు ఉత్సాహంగా వ్యాసరచన పోటీలో పాల్గొని కాళోజి జీవితంలో నుంచి స్ఫూర్తి పొందిన భావాలను ప్రతిబింబించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న గుడికి 4 లక్షల విరాళం

**- విరాళం అందజేసిన మల్లికార్జున కాలనీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు**



**చేవెళ్ల సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో నిర్మిస్తున్న మల్లన్న స్వామి ఆలయ నిర్మాణానికి మల్లికార్జున కాలనీ వినాయక ఉత్సవ కమిటీ తరపున 4 లక్షల 1,111 రూపాయలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు. గుడి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగ్యస్వాములు కావాలని వారు కోరారు. విరాళం అందించిన మల్లికార్జున కాలనీ వినాయక ఉత్సవ కమిటీ సభ్యులను మల్లన్న ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. మల్లికార్జున కాలనీ ప్రజలపై మల్లన్న స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి మల్లేష్,పల్గుట్ట బాలయ్య, బీర్ల గణేష్, మహేందర్, గుడిసె సంజీవ, బీర్ల లక్ష్మణ్, ఒగ్గ శ్రీకాంత్, దయల సంపత్, దండు శ్రీకాంత్, గవ్వల రవికాంత్ తదితరులు పాల్గొన్నారు

# పభుత్వ డిగ్రీ కళాశాలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

**- మహేశ్వరం డిగ్రీ ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్**



**మహేశ్వరం, సెప్టెంబర్ 09,(ప్రజా జ్యోతి)** ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరంలో తెలంగాణ భాషా దినోత్సవాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ అధ్యక్షతన, తెలుగు శాఖ, జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపల్ డాక్టర్ సంగి రమేశ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 9 న తెలంగాణ భాషా దినోత్సవాన్ని ప్రజాకవి, పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా అధికారికంగా జరుపుకుంటున్నామన్నారు. కాళోజీ అంటే తెలంగాణలో తెలియని వారుండరని, తెలంగాణలోని ప్రతీ ప్రజా ఉద్యమంలో నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ప్రజల హక్కుల కోసం ప్రారంభమైన ఆయన కలం మలి దశ తెలంగాణ ఉద్యమ పోరాటం వరకు నిర్విరామంగా ఆయన పోశించిన పాత్ర కీలకమని,తెలంగాణ యాస, భాష, తెలంగాణ సంస్కృతి గురించి కాళోజీ చెప్పిన మాటలు, రాసిన రాతలు చిరస్మరణీయమనీ, అందుకే కాళన్న పుట్టినరోజును తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించిందనీ, ఆయన పుట్టినరోజున అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ, కాళన్నను గౌరవించుకుంటున్నామని వరంగల్‌లో ఉన్న మెడికల్ యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టి నిత్యం స్మరించుకుంటోందనీ తెలంగాణ ప్రభుత్వం తెలుగు భాషను,సాహిత్యాన్ని మరింతగా పెంపొందించేందుకు నిధులు మరియు కాళోజి పేరిట అవార్డులను అందిస్తుందని తెలిపారు. అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి, ప్రాప్తి అన్యాయాన్ని ఎదిరించినోడు నాకు ఆరాధ్యుడు"అంటూ సమాజంలో ఉన్న అన్యాయాన్ని, కష్టాలను, కడగండ్లను, బాధలను, కన్నీటిని నిత్యం ప్రశ్నిస్తూ, ఎదిరిస్తూ తన కలం ద్వారా మాటల తూటాలను పేల్చాడు పుట్టుక నీది చావు నీది బ్రతుకంతా దేశానిది అని జయప్రకాశ్ నారాయణ్ గురించి తనే చెప్పినట్టు " తన జీవితమంతా తెలంగాణ కోసమే పరితపించిన మహా మనీషి కాళోజి అంటూ, తెలంగాణ భాషా అస్తిత్వ పతాక అయిన కాళోజిని తెలంగాణ జాతి, భాష ఉన్నన్నాళ్ళు నిత్యం స్మరించుకుంటామని కాళోజీ " నా గొడవ " ద్వారా చేసిన భాషా,సాంస్కృతిక, సాహిత్య సేవను కొనియాడారు. ఈ సందర్భంగా తెలుగు శాఖా అధ్యక్షులు యం.సునీత ఆధ్వర్యంలో విద్యార్థులు తెలంగాణ భాష గొప్పతనాన్ని చాటుతూ ఉపన్యాసాలు, పాటలు పాడి కార్యక్రమాన్ని ఆహ్లాదకరంగా మార్చారు. ఈ కార్యక్రఘంలో వైస్ ప్రిన్సిపల్, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ఇంతియాజుద్దీన్ ఫారూఖీ, ఎన్ఎస్ఎస్ విభాగ అధికారిణి డాక్టర్ జాహెదబేగం,నరేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి రెడ్డి , డాక్టర్ ఉపేంద్ర డాక్టర్ చెన్నోజి , డాక్టర్ ఫర్ హత్ నాజ్నీన్, డాక్టర్ గోపాల్, కుమార్, రవళిక మరియు అధిక సంఖ్యలో విద్యార్థినీ, విద్యార్తులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మల్లారెడ్డి జన్మదినం సందర్భంగా రోగులకు పండ్ల పంపిణి



**ఘట్ కేసర్, సెప్టెంబర్, 9 (ప్రజా జ్యోతి)** ఘట్కేసర్ మున్సిపాలిటీలో గౌరవ మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీ చామకూర మల్లారెడ్డి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు మరియు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు, కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఘట్కేసర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ ఈ పలుగుల మాధవ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి మల్లారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ మల్లారెడ్డి ట్రస్ట్ ద్వారా ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని పేదవారికి వైద్య విద్య పరంగా వారి కుటుంబాలలో వెలుగునిస్తున్నారని ఆయన మరెన్నో కార్యక్రమాలు చేపట్టాలని దేవుడు ఆయనకి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సహకార సంఘం బ్యాంక్ డైరెక్టర్లు. మాజీ చైర్మన్లు. మాజీ కౌన్సిలర్లు. మాజీ సర్పంచులు. మాజీ ఎంపిటిసిలు. కో ఆప్షన్ సభ్యులు. మాజీ వార్డు సభ్యులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తెలంగాణ ఉద్యమకారులు. వైద్య సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

# గిరిజనులను మోసగించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## - షెడ్యూలు తెగల జాతీయ కమిషన్ సభ్యుడు హుస్సేన్



**మహేశ్వరం, సెప్టెంబర్ 09, (ప్రజా జ్యోతి)** షెడ్యూలు తెగల జాతీయ కమిషన్ ముచ్చర్ల లోని ఫార్ఛ్యూన్ హోమ్స్ లే అవుట్ లో జరిగిన అవకతవకలపై ఢిల్లీలో విచారణ జరిపింది. రోసి రెడ్డి అనే వ్యక్తి ఫార్ఛ్యూన్ హోమ్స్ లో ప్లాట్లు అమ్ముతానని చెప్పి షెడ్యూలు తెగ ల వ్యక్తుల వద్ద డబ్బులు తీసుకొని వారికి అగ్రిమెంట్లు చేసి ఇచ్చి ఆ తర్వాత రిజిస్ట్రేషన్ చేయకుండా వారిని అనేక రకాలుగా వేధిస్తున్నాడని బాధితులు మంగళవారం నాడు ఎస్టీ కమిషన్ నందు వాపోయారు. దేవిలాల్, పాండు అనే వ్యక్తులు మధ్యవర్తులుగా ఉండి ఎన్ ఎఫ్ సి లో పనిచేసే అనేకమంది దగ్గర అట్లాగే ఇతర వ్యక్తుల దగ్గర డబ్బులు వసూలు చేసి రోసిరెడ్డి అనే వ్యక్తి ద్వారా ప్లాట్లు సేల్ అగ్రిమెంటు చేసి రిజిస్టర్ చేయకుండా తప్పించుకుని తిరుగుతున్నారని వారు కమిషన్కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంలో గిరిజనులను మోసగించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలనిఆర్డీవో కందుకూరు మరియు ఏసీపి ఇబ్రహీంపట్నం లను కమిషన్ సభ్యుడు హుస్సేన్ ఆదేశించారు. ఈ కేసు లో ఇప్పటికే ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగిందని ఏసీపీ తెలిపారు. ఇందులో హెచ్ఎండిఏ అనుమతులు కూడా ఉన్నందువలన తర్వాతి విచారణకు వారికి కూడా కమీషన్ నోటీసులు ఇవ్వాలని కమీషన్ సభ్యుడు ఆదేశించారు. ముచ్చెర్ల లోని 50 సర్వే నంబర్లో 100 ఎకరాల లే ఔట్ వేశారని ఇందులో రిజిస్ట్రేషన్లు కూడా జరిగాయని బాధితుల దగ్గర రోసిరెడ్డి డబ్బులు తీసుకుని సేల్ అగ్రిమెంట్లు చేసి రిజిస్ట్రేషన్ చేయకపోవడం నిజమేనని నివేదిక సమర్పించడం జరిగిందని ఆర్డీవో తెలిపారు. అన్ని విషయాలపై మరొకసారి కమీషన్ ముందు పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు ఆదేశించారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ ఉన్న బిల్లులు వెంటనే ఇవ్వాలి

## - రంగారెడ్డి జిల్లా డిఈఓ కు వినతి పత్రం అందజేసిన
## - సీఐటీయూ జిల్లా కార్యదర్శి సి హెచ్ చంద్రమోహన్



**మహేశ్వరం, కలెక్టరేట్, సెప్టెంబర్ 09, (ప్రజా జ్యోతి)** మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ ఉన్న బిల్లులు వెంటనే ఇవ్వకపోతే 16,17 తేదీలలో ధర్నా చేయడం జరుగుతుందని డి ఇ ఓ కు సీఐటీయూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ ఉన్న బిల్లులు వెంటనే ఇవ్వకపోతే 16,17 తేదీలలో ధర్నాకు దిగుతామని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సి హెచ్ చంద్రమోహన్ హెచ్చరించారు. ఈ మేరకు మధ్యాహ్న భోజన పథకం యూనియన్ నాయకులతో కలిసి రంగారెడ్డి జిల్లా డి ఇ ఓ కు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు పెండింగ్లో ఉన్నాయని నెలల తరబడి బిల్లులు రాకపోవడంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంట చేసి పెడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. దీనితో కార్మికులు అప్పుల పాలు అవుతున్నారు. తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పైగా ఇప్పుడు విద్యార్థులకు జావ కాచిపోయాలని ప్రభుత్వం జీ ఓ తెచ్చిందని అన్నారు. జావ కాచిపోస్తే విద్యార్థికి 25పైసలు ఇస్తామనడం విచారకరమని అన్నారు. ఇవి సరిపోవని కనీసం రెండు రూపాయలు ఇవ్వాలని కోరారు. మధ్యాహ్న భోజన కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు రూ 10.000/-ల వేతనం అమలు చెయ్యాలని అన్నారు. పెండింగ్ బిల్లులు వేతనాలు వెంటనే చెల్లించకపోతే ఈ నెల 16,17 తేదీలలో పాఠశాలలో వంట బందుపెట్టి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు కేసరి నర్సిరెడ్డి, సీఐటీయూ జిల్లా నాయకులు పోచమోని కృష్ణ, మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు గణేశ్, నాయకులు కార్మికులు రాధ, పరమేశ్వరి, సుజాత, వెంకటమ్మ, ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి
## రాజేంద్రనగర్ లోని ఈవీఎం గోడౌన్ ను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి
## భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని గదులను రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలిలన








**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి సూచించారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ఈవీఎం గోడౌన్స్ ను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో మంగళవారం ఈవీఎం గోడౌన్ రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి త్రైమాసిక తనిఖీ నిర్వహించారు. భద్రపరిచిన బ్యాలెట్ యూనిట్ లు, ఎన్నికల సామాగ్రిని గదులను అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భాంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వివరాల గురించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ గోదాము సీల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తెరిచి యంత్రాలను పరిశీలించడం జరిగిందని, అనంతరం వారి సమక్షంలో సీల్ వేయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ తహశీల్దార్, వేర్ హౌస్ ఇంచార్జీ బొమ్మ రాములు, సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కురుమ బస్తిలో పర్యటించిన కార్పొరేటర్ కళ్లెం



**అబ్దుల్లాపూర్ మెట్టు సెప్టెంబర్ 08 (ప్రజా జ్యోతి)** బస్తీ వాసుల విజ్ఞప్తి మేరకు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి విద్యుత్ శాఖ అధికారులతో కలిసి కురుమ బస్తిలో మంగళవారం పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా బస్తీ వాసులు బస్తీలో త్రి-ఫేస్ కరెంట్ లేనందువల్ల తరచూ ఎలక్ట్రానిక్ పరికరాలు రిపేర్ అవడం జరుగుతుందని బస్తీ వాసులు వివరించడంతో కార్పొరేటర్ స్పందించి వెంటనే కురుమ బస్తీలో త్రీ-ఫేస్ కరెంట్ ఏర్పాటు చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని సంబంధిత విద్యుత్ శాఖ అధికారులకు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు డిఈఈ పున్న నాయక్, ఏఈ కదిర్ అలీ, శానిటేషన్ జవాన్ రామ్ చందర్, బిజెపి నాయకులు వస్పరి వెంకటేష్, ఎర్ర శ్రీకాంత్, సురేష్, తిరుమలేష్, రాజు, శివ, రాజు, యశ్వంత్ మరియు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కవి కాళోజి సేవలు మరువలేనివి

## - చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం
## - మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**చేవెళ్ల సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి):** ప్రజా కవి కాళోజీ నారాయణరావు మహోన్నత వ్యక్తి అని ఆయన చేసిన సేవలు మరువలేనివని చేవెళ్ల మున్సిపల్ కమిషనర్ వెంకటేశం అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ భాష సంరక్షణకు కాళోజీ కృషి చేశారని కొనియాడారు. కాళోజీ తెలుగు భాష, ప్రజల అవసరాల కోసం పాటుపడిన వ్యక్తి అని తన కవితలు, రచనల ద్వారా ప్రజల్లో స్ఫూర్తిని నింపారని అన్నారు. ఎక్కడ అన్యాయం జరిగిన దానికి వ్యతిరేకంగా గొంతెత్తిన వ్యక్తి అని, ప్రజల కోసం తన జీవితాన్ని దారపోయిన మహోన్నతుడు కాళోజీ నారాయణరావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాఘవేందర్, ప్రమోద్ రెడ్డి, మన్మోహన్, నరేందర్ రెడ్డి, యాదయ్య, నరేందర్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# మణికొండలో బాల్బడ్మింటన్ ఆట నేషనల్స్ పోటీల ప్రాక్టీస్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** తమిళనాడు రాష్ట్రం దుండిగల్ లో 2025 సెప్టెంబర్ 25 నుండి 28 ఆదివారం రోజు వరకు తలపెట్టిన ఆల్ ఇండియా బాల్బడ్మింటన్ నేషనల్స్ పోటీలకు పలు మార్లు గోల్డ్ మెడల్స్ సాధించి ఘనత వహించిన భారత దేశ రైల్వేస్ టీం ప్రస్తుత తరుణంలో ఇట్టి పోటీలలో పాల్గొనడం విశేషం. కాగా వారికి భారత దేశ రైల్వేస్ టీం కోచ్ శశీ కుమార్ ఆద్వర్యంలో 19 మంది ఆటగాల్లకు మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని అల్కాపూర్ రోడ్డు నంబర్ 30 లో గల ప్రొఫెసర్ జయశంకర్ పార్కులో ఆట ప్రాక్టీస్ చేయడానికి మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారి సంపూర్ణ మద్దతు తెలుపడం జరిగింది, వారి ప్రాక్టీసును కే.పీ. హెచ్.బి అధ్యక్షుడు నారాయణ రావు అంపైరింగ్ చేయడం ద్వారా ఆటను తన్మయత్వంతో చూసిన వారిలో తెలంగాణ రాష్ట్ర బాల్బడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వీ. రమణ, మణికొండ బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన సలహాదారుడు అందె లక్ష్మణ్ రావు, స్థానిక ఏం..బి.బి.ఏ అధ్యక్షుడు రామ మోహన రావు, ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస్, కోశద్యక్షుడు హరనాథ్ రెడ్డి, రమేశ్, రామిరెడ్డి, టీ. శ్రీనివాస్ రావు, జి.ఎన్ శాస్త్రి, సీనియర్ క్రీడాకారులు, అలకాపూర్ టవున్షిప్ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మహదేవపురం కాలనీ వాసుల ఫిర్యాదు అక్రమ బోరు వాహనాల రోడ్లపై పార్కింగ్, మాయాజాలంపై పోలీసులకు వినతి



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి)** గాజులరామారం సర్కిల్ మహదేవపురం కాలనీ, కాలనీలో అంతర్గత రోడ్లపై సుమారు 40 కి పైగా బోరు వాహనాల యజమానులు అక్రమంగా పార్కింగ్ చేస్తూ సంబంధిత వాహనాలపై పనిచేసే వర్కర్లు రాత్రి వేళలో మద్యం సేవించి ఇల్లు కట్టుకుంటున్న వారితో అసభ్యంగా ప్రవర్తిస్తూ శబ్ద కాలుష్యం వాయు కాలుష్యం సృష్టించి కాలనీ నివాసితులను ఇబ్బందులు పెడుతున్న కారణంగా జగద్గిరి గుట్ట పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహ మహాదేవపురం వెల్ఫేర్ సొసైటీ తరఫున సొసైటీ సభ్యులు మరియు కాలనీవాసులతో కలసి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వెంకటరెడ్డి , జనరల్ సెక్రటరీ ప్రసాద్ దుగ్యాల , రామచంద్ర రెడ్డి, దిలీప్ కుమార్ ,ప్రవీణ్ కుమార్ మరియు కాలనీవాసులు పాల్గొనడం జరిగింది.

## ప్రజాసేవలో ప్రతినిత్యం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి)** పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, గత పన్నెండేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పరుస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామన్నారు.

# ప్రతి ఒక్కరు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి వేయాలి

**- బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**9వ డివిజన్ శ్రీకృష్ణ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తపై అవగాహన**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, పిరంచెరువు ప్రధాన అ-ర్థదారిపై పబ్లిక్ టాయిలెట్స్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరూ తడి చెత్త పొడి చెత్త వేరుచేసి వేయాలి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 9వ డివిజన్ శ్రీకృష్ణ కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్,పిరంచెరువు ప్రధాన రహదారి పై పబ్లిక్ టాయిలెట్స్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు. ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు. ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ యాదయ్య, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# షాపూర్ నగర్ పారిశ్రామిక వార్డుల్లో కూడా తనిఖీలు నిర్వహించాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**




**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 9(ప్రజా జ్యోతి)** మొన్న చర్ల పెల్లిలో కోట్ల విలువైనటువంటి గంజాయి మత్తు పదార్థాలను తయారు చేసినటువంటి వాగ్దేవి పరిశ్రమంలో గుట్టుచప్పుడు కాకుండా మత్తు పదార్థాలను తయారు చేయడం వెనకాల అధికారుల నిర్లక్ష్యం కూడా కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని వెంటనే మేడ్చల్ జిల్లాలో ఉన్నటువంటి మేడ్చల్ జీడిమెట్ల చర్లపల్లి నాచారం బాలానగర్ పారిశ్రామిక ప్రాంతాలలో ఉన్నటువంటి పరిశ్రమలలో పరిశ్రమల అధికారులు ప్రతి రెండు నెలలకోసారి తనిఖీలు నిర్వహించి ఇలాంటివి జరగకుండా నిరోధించాలని భారత కమ్యూనిస్టు పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఉమా మహేష్ నేడు షాపూర్ నగర్ హమాలీ అడ్డ వద్ద కార్మికులతో కలిసి అధికారులను పత్రిక ప్రకటన ద్వారా డిమాండ్ చేయడం జరిగింది. పరిశ్రమల అధికారులు ఘటనలు జరిగినప్పుడు తూతూ మంత్రంగా చర్యలు తీసుకుంటున్నారే కానీ ఆయా పరిశ్రమల్లో ఏమీ ఉత్పత్తి అవుతున్నది ఎంత మంది కార్మికులు ఉంటున్నారు వారికి ఎలాంటి సౌకర్యాలు కల్పిస్తున్నారు అని వాటిపైన దృష్టి పెట్టట్లేదని అధికారులు కేవలం యజమానులకు తొత్తులుగా వివరిస్తూ కార్మికుల ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. ఒకవేళ అధికారులు ఎలాంటి పని చేయకపోతే కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలోనే ప్రతి పరిశ్రమ తిరిగి అక్కడ జరుగుతున్నటువంటి ఉత్పత్తులను స్వయంగా తెలుసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి స్వామి, సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, సిపిఐ నాయకులు సుంకిరెడ్డి, శ్రీనివాస్,బుచ్చిరెడ్డి,అయ్యారం,హేమారెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 4 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ

# నార్సింగి టిపిఓ మణిహారిక



**- నార్సింగి మున్సిపల్ కార్యాలయంపై ఏసీబీ అధికారుల దాడులు**
**- మంచిరేవులలో ఎల్ఆర్ఎస్ ప్రోసిడింగ్ కోసం 10 లక్షలు లంచం డిమాండ్**
**- 4.50 లక్షలకు బేరం కుదుర్చుకున్న టిపిఓ మణిహారిక**
**- మున్సిపల్ కార్యాలయంలో 4 లక్షలు నగదు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డ టిపిఓ మణిహారిక**
**- టిపిఓ మణిహారిక ఇంటిలో కొనసాగుతున్న ఏసీబీ సోదాలు**
**- మున్సిపాలిటీలోని కొందరు ఔట్సోర్సింగ్ ఉద్యోగులపైన ఆరోపణలు**
**- విచారిస్తున్న ఏసీబీ అధికారులు**
**- లంచం అడిగితే నేరుగా 1064 టోల్ ఫ్రీ నెంబర్**



**కు ఫిర్యాదు చేయాలి - హైదరాబాద్ సిటీ రేంజి ఏసిబి డిఎస్పి గంగసాని శ్రీధర్**

**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 09 (ప్రజా జ్యోతి)** లంచం అడిగితే నేరుగా 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని హైదరాబాద్ సిటీ రేంజి ఏసిబి డిఎస్పి గంగసాని శ్రీధర్ పేర్కొన్నారు. హైదరాబాద్ సిటీ రేంజ్ ఎసిబి డిఎస్పి గంగసాని శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం నార్సింగి మున్సిపాలిటీ లో పట్టణ ప్రణాళిక అధికారిగా పనిచేస్తున్న మణిహారిక నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిర్యాల గ్రామానికి చెందిన వినోద్ అనే వ్యక్తి 1000 గజాల ఫ్లాట్ కు ఎల్ఆర్ఎస్ డబ్బులు చెల్లించి, ప్రెసిడెంట్ కోసం గత వారం రోజులుగా మణికొండ మున్సిపాలిటీ చుట్టూ తిరుగుతున్నారు. అయితే ప్రొసిడింగ్ కావాలంటే 10 లక్షలు రూపాయలు లంచం ఇవ్వాలని నార్సింగి మున్సిపాలిటీ పట్టణ ప్రణాళిక అధికారి (టిపిఓ) డిమాండ్ చేసిందన్నారు. దీనితో అన్ని డబ్బులు ఇచ్చుకోలేనని చెప్పడంతో డబ్బులు ఇస్తేనే పని జరుగుతుంది అని చెప్పడంతో 4.50 లక్షలకు మణిహారిక బేరం కుదుర్చుకున్నారు. అయితే 4 లక్షలు లంచం తీసుకుంటూ మంగళవారం నార్సింగి మున్సిపాలిటీలోని తన కార్యాలయంలో డిపిఓ మణిహారికను రెడ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ కార్యాలయంతో పాటు టిపిఓ మణిహారిక ఉంటున్న అల్కాపురి టౌన్షిప్ లోని బింగోనియా హోమ్స్ విల్లాలోని ఇంట్లోను ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కేసులో మున్సిపాలిటీలోని




అవుట్సోర్సింగ్ ఉద్యోగుల పైన కూడా ఆరోపణలు వచ్చాయని దానిపై కూడా విచారిస్తున్నామన్నారు. డిపిఓ మణిహారికపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరు లంచం డిమాండ్ చేసిన నేరుగా 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు గాని, ఏసీబీ కార్యాలయంలో గాని ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.

## ఘనంగా తెలంగాణ కవి కాళోజి నారాయణ రావు జయంతి, తెలంగాణ భాషా దినోత్సవం



**పరిగి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణ కేంద్రంలో తెలంగాణ ఉద్యమకారుల ఐక్యవేదిక మరియు వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా అధ్యక్షులు ఎరన్ పల్లి శ్రీనివాస్ అధ్యక్షతన ప్రముఖ తెలంగాణ కవి, రచయిత కాలోజి నారాయణరావు జయంతిని అలాగే తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త దేవనోనిగూడెం వేంకటన్న, తెలంగాణ ఉద్యమ వేదిక అధ్యక్షులు రామన్న మాదిగ, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోవింద నాయక్ లు మాట్లాడుతూ కాళోజి అంటేనే తెలంగాణ యాస, భాష, నుడికారాలు అదేవిధంగా కాళోజి చెప్పినట్లు ఒక సిరా చుక్క వేయి మెదళ్ల కదలిక తెలంగాణ ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రజల గొడవే నా గొడవ అనే కవితా సంపుటిని వ్రాసి ప్రాంతేతరుడురుడు దోపిడీ చేస్తే ప్రాంతం దాక తరిమికొడదాం, ప్రాంతం వాడు దోపిడీ చేస్తే ప్రాంతంలోనే పాతి పెడదాం! అనే నినాదంతో ప్రజ చైతన్య%శీ%, హక్కుల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషిచేసిన గొప్ప మానవతా వాది కాళోజి నారాయణరావు అని కొనియాడారు. అదేవిధంగా ఎంతోమంది ఆత్మబలిదానాల వల్ల తెలంగాణ సాధించుకోవడం జరిగింది.కానీ తెలంగాణ అమరవీరులు కోరుకున్న సామాజిక తెలంగాణ జరగలేదని కేవలం భౌగోళిక తెలంగాణ మాత్రమే వచ్చిందని విద్యా, ఉద్యోగా, ఉపాధి అవకాశాలు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, 250 చదరపు గజాల ప్లాట్ అలాగే ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని అధికారంలోకి వచ్చి ఇప్పటివరకు ఇవ్వలేదని వెంటనే తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు మహ్మద్ రఫీ, గోర్ బంజారా అధ్యక్షులు వినోద్ నాయక్, నిరంజన్ నాయక్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు నాగని వెంకట్ రాములు, కొండాయపల్లి అంబేద్కర్ సంఘ అధ్యక్షులు రమేష్, బాలకృష్ణ నాయక్, మహమ్మద్ వసీం, కొండాయపల్లి అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ యాదయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, సెప్టెంబర్ 09 (ప్రజాజ్యోతి) :** రూప్ కాన్ పేట్ గ్రామ మాజీ సర్పంచ్ వడ్ల యాదయ్య కుమారుడు వివేక్ అకాల మరణం పట్ల పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. యాదయ్య కుమారుడు వివేక్ గురించి తెలిసిన వెంటనే వారి కుటుంబానికి కలిసి పరామర్శించి అలాగే మనో ధైర్యాన్ని ఇచ్చారు. వారితో పాటుగా పరిగి మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా కలం ఎత్తిన కాళోజి

### - కలెక్టర్ లింగ్యా నాయక్





**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి):** ప్రజాకవి స్వర్గీయ కాళోజీ నారాయణరావు 111 వ జయంతి సందర్భంగా అయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ మంగళ వారము జిల్లా కల్లెక్టేట్ కార్యాలయ సమావేశము హాలు నందు బి సి వెల్ఫేర్ అధికారి అధ్వర్యం లో ఏర్పాటు చేసిన స్వర్గీయ కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ జీవిత చలనశీలి కాళోజీ," పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కిచ్చిన మహనీయుడు, వైతాళికుడు కాళోజి. నిజాం దమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలం ఎత్తాడు. అతను స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణా ఉద్యమకారుడు. అతను 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌరు పురస్కారం పద్మవిభూషణ్ పొందాడు. అతని జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించిందని. తెలంగాణ తొలిపొద్దు కాళోజీ. 'అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి. అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని అయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సుదీర్, ట్రైని కలెక్టర్ హార్స్ చౌదరి, ఆర్ డి ఓ వాసు చంద్ర, బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## యూరియా కోసం రైతులు ఆందోళన





**బషీరాబాద్ సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం కేంద్రంలో యూరియా కోసం రైతులు ఆందోళన చేయడం జరిగింది ప్రభుత్వం సొసైటీ ద్వారా రైతులకు అందిస్తున్నటువంటి యూరియా సరిపడక మంగళవారం రోజు సుమారు 400 బస్తాల యూరియా ఒక లారీ లోడ్ రావడం రిగింది. 200 బస్తాల యూరియాను నవాంద్గి సొసైటీలో దించుతామని మిగతా 200 బస్తాలు యలల్ మండల్ పంపిస్తామని చెప్పడంతో అక్కడికి వచ్చిన రైతులందరూ మొత్తం400 యూరియా బస్తాలు ఇక్కడనే దించాలని ఆక్కడున్న లారీ ముందుకు వెళ్లకుండా ఆందోళనకు దిగారు. అది తెలుసుకున్న ఎస్ఐ నుమాన్ ఆలీ పోలీస్ సిబ్బందితో వచ్చి అక్కడున్న రైతులకు లారీని వెళ్ళనీయండి అని చెప్పడం జరిగింది. మొత్తం యూరియా బస్తాలు ఇక్కడనే దించాలని ఆందోళనకు దిగారు. అక్కడే ఉన్న సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ రైతులతో మాట్లాడి రెండు మూడు రోజుల్లో ఇంకా యూరియా వస్తుంది కాబట్టి రైతులు ఎవరు ఆందోళన చెడ్డవొద్దని వారికి సర్ది చెప్పడంతో అక్కడి నుంచి రైతులు వెళ్లిపోవడం జరిగింది.

## వారం రోజుల్లోగా రైతులకు యూరియా సరఫరా చేయకపోతే తాండూరు బంధుకు పిలుపునిస్తాం



**యాలాల్ సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి**వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం లక్ష్మి నారాయణపూర్ గ్రామ చౌరస్తాలో రైతు లు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టడం జరిగింది ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ యూరియా లేక పంటలు దెబ్బతింటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు యాలల మండల పరిధిలోని లక్ష్మీనారాయణపూర్ చౌరస్తాలో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాల యజమానులు నాణ్యతలేని మందులు అమ్మడం వల్ల ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు అటువంటి షాపులపై అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు రైతులు చేస్తున్న ఆందోళనకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిపిఎం పార్టీ నాయకులు మద్దతు తెలిపారు ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి సిపిఎం పార్టీ మండల నాయకులు యు %శ్రీ% మల్కయ్య మాట్లాడుతూ రైతే రాజు అని చెప్పకుంటున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను నిండా ముంచుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు రైతుల కోసం పనిచేస్తున్నామని చెప్తున్నా కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు రైతులకు సమయానికి యూరియా ఎందుకు అందించడం లేదని ప్రశ్నించారు మండలం పరిధిలో రైతులు అత్యధికంగా వారి పత్తి పంటలను సాగు చేయడం జరుగుతుంది కాబట్టి ప్రభుత్వం అధికారులు రైతుల సమస్యలను గుర్తించి పరిష్కారం చేయాలని కోరారు లేకుంటే ప్రతిపక్షాల ఆధ్వర్యంలో రైతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తాండూర్ బంద్ కు పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు ఇప్పటికైనా తాండూర్ ఎమ్మెల్యే బుయ్యంది మనోహర్ రెడ్డి రైతుల పక్షం నిలబడితే లేకపోతే ముఖ్యమైన రైతులకు సమ యానికి యూరియా అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యాలాల సహకార సంఘం ఉపాధ్యక్షులు వడ్డే రాములు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కృష్ణకుమార్ లాలూ ముదిరాజ్ మాజీ ఎంపీటీసీ బెలూన్ లక్ష్మప్ప రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు దీంతో యాలాల్ బషీరాబాద్ కొడంగల్ తాండూరు ప్రాంతాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి



## బదిలీపై వెళ్లిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ కు ఘనంగా సన్మానించిన సొసైటీ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి



**బషీరాబాద్ సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు నవాంద్గిలో రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున ఫీల్డ్ ఆఫీసర్ ఎం నరేందర్ రెడ్డి కోదాడకు బదిలీ కావడం జరిగింది, ఈ సందర్భంలో మంగళవారం రోజు బ్యాంకు కార్యాలయంలో ఫీల్డ్ ఆఫీసర్ నరేందర్ రెడ్డిని ఘనంగా శాలువా పూలమాలతో సొసైటీ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి వివిధ గ్రామాల రైతులు సన్మానించడం జరిగింది, . ఈ సందర్భంలో హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగస్తులకు బదిలీలు సర్వసాధారణమే ఇక్కడ విధులు నిర్వహించినటువంటి నరేందర్ రెడ్డి ఫీల్డ్ ఆఫీసర్ రెండు సంవత్సరాలు చక్కగా విధులు నిర్వహించడం జరిగింది బ్యాంకుకు వచ్చిన ఖాతాదారులకు అందరికీ ఎటువంటి సమస్యలు లేకుండా త్వర త్వరగా పనులు చేయడం జరిగింది వారుఎక్కడికి వెళ్లినా ఆయురారోగ్యాలతో ఉండాలని మంచిగా ఉద్యోగంలో ప్రమోషన్లతో ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు

**- జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు మెతుకు ఆనంద్**



**వికారాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి)**: ఎన్నో అవకతవకల తో గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి, విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న కాంగ్రెస్ సర్కార్ కు రేవంత్ రెడ్డి కి హైకోర్టు తీర్పు చెంప పెట్టు లాంటిదని వికారా బాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గ్రూప్-1 పరీక్షల కేసులో మెయిన్స్ పరీక్షలు మళ్లీ నిర్వహించాలని టీజీపీఎస్సీ ని హైకోర్టు ఆదేశించడం తో నిరుద్యోగ యువతకు న్యాయం జరిగిందని అన్నారు. రేవంత్ రెడ్డి.. కెసిఅర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద విమర్శలు చేయడం పైన ఉన్న శ్రద్ధ కొంచమైనా విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించి నిర్వహించాల్సిన పరీక్షల పైన పెడితే బాగుంటుందని సూచించారు. ఇకనైనా విద్యార్థులకు, నిరుద్యోగులకు క్షమాపణలు చెప్పి, హైకోర్టు ఆదేశాల ప్రకారం ఇచ్చిన గడువు లోపు రీ-వాల్యుయేషన్ లేదా రీ-మెయిన్స్ పరీక్ష నిర్వహించి, విద్యార్థుల గందరగోళానికి తెరదించాలని ప్రభుత్వానికి హితవు పలికారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం.



**మోమిన్ పేట్. సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి )** మో మిన్ పేట్ మండలం లో గల చక్రం పల్లి గ్రామంలో ఆదివారం అవమానంతో బావిలో దూకి మరణించిన రాములమ్మ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం (10 వేల రూపాయల) చేసిన చిమల్దరీ ఎల్ హరీష్‌రెడ్డి , ఆర్థిక సహాయాన్ని చక్రం పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బాల్ రెడ్డి చేతులమీదుగా రాములమ్మ కుటుంబ సభ్యులకు అందించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జి మైపాల్ రెడ్డి, పి శ్రీనివాస్ రెడ్డి, ఎం డి ఫర్ ది మియా , జి నర్సింలు , ఎ నరేష్ గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది

# కళ్ళకు గంతలతో గణిత అవధానం,



**ధారూర్ అక్టోబర్ 09( ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగ సముందర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత,రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు అనంతప్ప యాదవ్ విద్యార్థులకు గణిత బోధన పట్ల మక్కువ,ఆసక్తి కలిగించడానికి పలు మెళకువలు నేర్పారు. మొదటగా మెమరీ శతావధానం లో భాగంగా విద్యార్థులను ఒకటి నుండి వంద వరకు నెంబర్లు బోర్డుపై రాసి విద్యార్థులు చెప్పిన వివిధ రకాల పేర్లు ఆ అంకెల ప్రకారం వర్తింపజేసి కళ్ళకు గంతలు కట్టుకుని వాటిని ఒకటి నుండి వంద వంకు వరుసగా ఆ పదాలను ఆరోహణ క్రమంలో మరియు అవరోహణ క్రమంలో చెప్పారు. అలాగే మాయ కూడిక, మాయ చదరం, తేదీ చెబితే వరం చెప్పడం మొదలగు గణిత అంశాలు విద్యార్థులకు నేర్పించారు. అలాగే విద్యార్థులు జ్ఞాపకశక్తిని పెంచుకోవడానికి,ఏకాగ్రతను పెంచుకోవడానికి తగిన సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి, రమేష్,సీనియర్ ఉపాధ్యాయులు జిల్లా సైన్స్ అధికారి విశ్వేశ్వర్,కె వెంకటగిరి,ఎండీ వజీర్,వి శ్రీనివాస్ ,ఈ,శ్రీనివాస్,కృష్ణయ్య ,మల్లయ్య,షబానాబేగం,శ్రీప్రియ,తుల్జాభవానీ,జే ప్రసన్న,ర వికువార్,నిర్మల, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు.

# చంద్రవంచలో రెండు వర్గాల ఘర్షణ

**-కానిస్టేబుల్ తో పాటు పలువురికి గాయాలు**

**-ఇరువర్గాలపై కేసు నమోదు చేసిన పోలీసులు**

**-వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి బాలకృష్ణ రెడ్డి**







**తాండూర్ సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి:** - తాండూరు మండలం చంద్రవంచ గ్రామంలో మంగళవారం తెల్లవారు జామున రెడ్ వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు దాడి చేసుకున్న ఘటన వెలుగులోకి వచ్చింది. తాండూర్ డిఎస్పి బాలకృష్ణ రెడ్డి, రూరల్ సిఐ నగేష్ తెలిపిన వివరాల ప్రకారం వినాయకుడి నిమజ్జనం రోజు చోటుచేసుకున్న ఘటన ఒకరిపై ఒకరు దాడి చేసుకునే స్థాయికి వెళ్లిందని చెప్పారు. కుల మతాలకు అతీతంగా జరుపుకున్న గ్రామ ప్రజలు వినాయకుడి ఈ నెల 6న జరిగిన నిమజ్జనోత్సవంలో ఇరువర్గాలు ఘర్షణ పడ్డట్లు గుర్తించమని చెప్పారు. ఇట్టి విషయాన్ని మనసులో పెట్టుకున్న రెండు వర్గాలు తెల్లవారుజామున ఒకరిపై ఒకరు దాడి చేసుకునే స్థాయికి చేరుకున్నట్లు చెప్పారు. విషయం తెలుసుకున్న కరట్ కోట్ పోలీసులు ఘటన స్థలానికి గ్రామానికి చేరుకొని ఇరు వర్గాలను సముదాయించి గ్రామంలో బస్వరాజ్ అనే కానిస్టేబుల్ పై దాడికి పాల్పడినట్టు చెప్పారు. ఇట్టి విషయంపై ఇరు వర్గాల పై కేసు నమోదు చేసుకున్న పోలీసులు , కానిస్టేబుల్ పై దాడి చేయడంతో ఇరు వర్గాల పై కూడా దాడి నమోదు చేసినట్టు చెప్పారు. గాయపడిన బాధితులను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. దాడి ఘటనపై విచారణ చేపట్టిన పోలీసులు గ్రామంలో పోలీసుల నిఘా పెంచారు.

# ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ల ఫోరం జనరల్ సెక్రెటరీ ఎంపిక

**- గిర్జాపురం మాధవరెడ్డి**



**బషీరాబాద్ సెప్టెంబర్ 9 ప్రజా జ్యోతి** ఉమ్మడి రంగారెడ్డి జిల్లాచైర్మన్ ల జనరల్ సెక్రెటరీఎంపిక చేయడం జరిగింది వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ను గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం రోజు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ ల ఫోరం జనరల్ సెక్రెటరీ గా గిరిజాపురం మాధవరెడ్డిని ఎంపిక చేయడం జరిగింది. అనంతరం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కలిసి రాష్ట్రంలో మార్కెట్ కమిటీకి సంబంధించిన సమస్యల గురించి మంత్రికి మెమొరండం ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో చైర్మన్ ల పోరం జనరల్ సెక్రెటరీ మాధవరెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంలో జనరల్ సెక్రెటరీ మాధవరెడ్డి మాట్లాడుతూ నాకు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మార్కెట్ కమిటీల చైర్మన్ల జనరల్ సెక్రెటరీగా ఎన్నుకున్నందుకు చాలా సంతోషంగా ఉంది ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి గారికి, మండల,నియోజకవర్గ మార్కెట్ కమిటీ చైర్మన్ లకు ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు. మండలాలలో మార్కెట్ కమిటీ భవనాలు లేవు, సిబ్బంది కొరత, మార్కెట్ కమిటీ చైర్మన్ లకు ట్రెజరర్ ద్వారా కాకుండా ఎస్ టిఓద్వారా నిధులు మంజూరు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని, మార్కెట్ కమిటీ చైర్మన్ ల పదవి కాలం కూడా పెంచే విధంగా చూడాలని రాష్ట్రంలో మార్కెట్ కమిటీ సమస్యలు ఉన్నాయి కాబట్టి సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని మంత్రి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఇట్టి విషయంపై మంత్రి సానుకూలంగా స్పందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నియోజకవర్గాల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.



# తరీగోపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖోఖో టోర్నమెంట్,సెలక్షన్,

**- పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు,**

**ధారూర్ సెప్టెంబర్ 09(ప్రజా జ్యోతి)** మండల పరిధిలో ని తరిగోపుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 69వ పాఠశాల క్రీడల ఫెడరేషన్ ఆఫ్ వికారాబాద్ పెద్దెముల్ జోన్ వారి ఆధ్వర్యంలో ఖోఖో టోర్నమెంట్ అండ్ సెలక్షన్స్ నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ రావు, మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. అండర్ 14 అండర్17 జోనల్ స్థాయి క్రీడలు ఈనెల 10.11న పాఠశాల ఆవరణలో నిర్మించబడతాయని క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

